17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 04 సెప్టెంబర్ 2024 | పేజీలు 13




## పరిటాల రవి ప్రజల మనిషిగా చిరస్థాయిగా నిలిచిపోయారు

- వెంకటాపురంలో పరిటాల వారి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- పలువురు ఎమ్మెల్యేలతో కలసి వెంకటాపురం వెల్లిన దగ్గుపాటి..
- పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌తో ఆత్మీయ కలయిక..

08




## వైభవంగా ఎంపీ బికె పార్థసారథి జన్మదిన వేడుకలు



08

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు..

05



## అదనపు సీట్ల భర్తీకి నేడు ప్రవేశ పరీక్ష

- పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, ఆధార్‌కార్డు తీసుకురావాలి - అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ

మిగతా 05 ››









## విద్యార్థులకు మెరుగైన భోజనం అందించే దిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

అనంతపురం మేజర్ న్యూస్: విద్యార్థులకు మెరుగైన భోజనం సేవలు అందే విధంగా చూడాలని అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెట్స్,మిడ్ డే మిల్స్ ఏజెన్సీ వారు, ఎస్ఎంసి కమిటీ సభ్యులతో ఇంకా మెరుగైన మధ్యాహ్న భోజన పథకం అమలు పై సలహాలు, సూచనలు కొరకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ( మిడ్ డే మీల్స్ ) కు సంబంధించి అవగాహన సదస్సు నందు మధ్యాహ్న భోజనం పథకం సంబంధించి పలు అంశాలపై

మిగతా 03 ››



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



పామిడి మేజర్ న్యూస్ : 44వ జాతీయ రహదారి వైజెంక్సన్లో టివి యస్ పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని అతి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని పామిడమ్మ వీదికి చెందిన రైతు బోయ ఓబుళప్పని సమాచారం.హుటాహుటిన పామిడి ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తాగునీటి కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వినతి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ తాగునీటి సరఫరా కార్మికులకు చెల్లించాల్సిన తొమ్మిది నెలల వేతనాలను తక్షణమే అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏహసాన్ భాషకు సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా కార్మికులు మాట్లాడుతూ 9 నెలల కాలంగా వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువులతోపాటు కుటుంబ పోషణ జరగడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ జనార్దన్ రెడ్డి, సబ్ కాంట్రాక్టర్ మహానంది రెడ్డి ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు చేయించుకుని, కార్మికులకు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. జీతం నుంచి ఇ.పీ.ఎఫ్ రికవరీ చేసి 25 నెలలుగా తమ ఖాతాలకు జమ చేయలేదని అన్నారు. ఇ ఎస్ ఐ ( ప్రమాద బీమా ) చెల్లించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తొమ్మిది నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు. ప్రతి నెల ఒకటో తేదీన సక్రమంగా తమ ఖాతాలకు వేతనాలు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ను కోరినట్లు తాగునీటి సరఫరా కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాగునీటి సరఫరా కార్మికులు కె. శ్రీనివాసులు, మల్లికార్జున, జి. రామాంజనేయులు, వై. సాదిక్ వలి, టి. కొల్లప్ప, బి. తిప్పయ్య, వై. లక్ష్మీనారాయణ, డి. వన్నూరు స్వామి, బి. ఎర్ర లింగప్ప, ఆర్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై గర్భిణీ, బాలింతల్లో అవగాహన పెంచాలి : వైద్యాధికారి డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆశా కార్యకర్తలు ఐసిడిఎస్ సిబ్బందిని సమన్వయం చేసుకొని గర్భిణి, బాలింతలతో పాటు కిశోర బాలికలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ అభియాన్ కార్యక్రమం గురించి వారికి అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశ్వనాథరెడ్డి మానసిక ఆరోగ్యం తలనొప్పి అనే అంశం గురించి దిశా నిర్దేశం చేశారు. టెన్షన్ హెడ్ ఏక్, మై గ్రే ఇన్ హెడ్ ఏక్, క్లస్టర్ హెడ్ ఏక్ అనే పలు రకాల తలనొప్పులకు మానసిక ఒత్తిడికి గల సంబంధాన్ని వివరించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం, గర్భస్థ లింగ నిర్ధారణ నిర్మూలన చట్టం గురించి వివరించారు. గర్భస్థ శిశువు ఆడ అని తెలిసి ఎవరైనా బ్రూణ హత్యలకు పాల్పడితే చట్టం ప్రకారం జరిమానా, జైలు శిక్ష తప్పవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో వరలక్ష్మి



తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్న ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్

## ఆలస్యంపై అసహనం...

### ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహణపై సమీక్ష...

### సమిష్టిగా విజయవంతం చేద్దామని డిఇఓ పిలుపు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఉపాధ్యాయ సంఘాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అయితే కమిటీల ఏర్పాటు ఆలస్యం కావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు అసహనం వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు కోరడం పట్ల కూడా వారు తప్పుపట్టారు. ఇది వరలో విద్యాశాఖ నియమించిన కమిటీలకు ఉపాధ్యాయ సంఘాలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కొరకు ప్రతిపాదనలు చేసేవని, ఇప్పుడు సాంప్రదాయానికి భిన్నంగా దరఖాస్తులు కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఏడాది 65 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని సంకల్పించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం వరకు 45 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అయితే అవార్డులను పెంచాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరగా.. మీ అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని.. అందరూ సమిష్టిగా ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ వేదికగా జరిగే ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డిఇఓ వరలక్ష్మి కోరారు.

## అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్‌కు అభినందనల వెల్లువ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్ కు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ని అందజేశారు. ఈ నేపథ్యంలో గుత్తి టౌన్ బ్యాంకు పాలకవర్గం అబ్దుల్ జిలాన్ ఆధ్వర్యంలో 12 మంది డైరెక్టర్లు టిడిపి నాయకులు జనసేన నాయకులు బలిజ సంఘం నాయకులు, అక్బర్ బ్యాంక్ ఖాతాదారులు జేఎల్ మురళీధరకు అభినందనలు తెలుపుతూ శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని బొమ్మనహల్ మండలం ఉంతకల్లు జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జనసేన నాయకులు సికిందర్ బాషా, ఖాదర్ బాషా అధ్వర్యంలో పరీక్ష మెత్తలు, పెన్నులు పరీక్ష ప్యాడ్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంతకల్లు టీడీపీ యువ నాయకుడు మురళి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, అబ్దుల్ సాబ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలి - సిపిఐ



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహ శీల్దార్ కార్యాలయం నందు మంగళవారం సిపిఐ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి అనంతరం ప్రభుత్వం వెంటనే నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ ఆర్ఐ ఆనంద్ బాబు నకు వినతి పత్రం అందజేశారు. వంట గ్యాస్, వేరుశనగ నూనె, పెట్రోలు, కూరగాయలు, బియ్యం బేడలు తదితర నిత్యావసర సరుకులు వెంటనే తగ్గించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు, ఓబిరెడ్డి శ్రీరాములు , రామచంద్రారెడ్డి, చిన్న కుల్లాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా విద్యా శాఖాధికారి వరలక్ష్మి. సెప్టెంబర్ 5న జరుగు గురుపూజోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ని ఆహ్వానించిన విద్య శాఖాధికారి వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది.**

**● అనంతపురం విద్య మేజర్ న్యూస్**

## జాతీయస్థాయిలో అనంత కీర్తిని చాటిన ఆర్యన్ పాఠశాల విద్యార్థులు




అనంతపురం విద్య మేజర్ న్యూస్: జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ద్వితీయ స్థానం పొంది అనంత కీర్తిని ఆర్యన్ విద్యార్థులు చాటారు. అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో7వ తరగతి చదువుతున్న విద్యార్థులు అఖిలేష్,కళ్యాణ్, ఈశ్వర సింహ ఆగస్టు 30, సెప్టెంబర్ 1 తేదీలలో అన్నమయ్య జిల్లాలో రాయచోటిలో జరిగిన జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం చేజిక్కించుకున్నారు. వీరిని పాఠశాల డైరెక్టర్లు నాగరాజు సందీప్, పాఠశాల ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ లహరి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయిలో జిల్లా కీర్తినే కాకుండా పాఠశాల కీర్తిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేయడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థులలో సృజనాత్మక కోసం పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో విజయం సాధించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు హుస్సేన్ కృషి ఎంతో ఉందన్నారు.

## బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో ఆశా డే సందర్భంగా భాగంగా 'మీకు తెలుసా?' కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఆశా డే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ రాయదుర్గం మరియు బెలుగుప్ప పిహెచ్‌సి–హాస్పిటల్ డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో 'మీకు తెలుసా?' ఎచ్ ఐ వి /ఎయిడ్స్ పోస్టర్స్ విడుదల చేసి, ఐఈసి ఇన్‌టెన్సిఫైడ్ క్యాంపెన్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌లో వచ్చిన ఆశవర్కర్స్, ఎంఎల్‌హెచ్‌పిలు, తదితరులకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. అనంతరం హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్, క్షయ వ్యాధి, సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎఆర్‌టి మందులు, ఎపిఎస్ఎసిఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలిపి అలాగే హెచ్ఐవి/ఎయిడ్స్ కరపత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంఠ, అకౌంటెంట్ లోకేష్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ల్యాబ్ టెక్నీషన్ నవీన్, ఎంపిహెచ్ఎస్ వి. రమణ, ఫార్మసీ ఆఫీసర్ జివి రాంబాబు, సిహెచ్ఓ సుభాన్, పిహెచ్‌సి స్టాఫ్, ఆశవర్కర్స్, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోండి

## - సీఐ వెంకటరమణ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని హిందూ, ముస్లిం సభ్యులకు సీఐ వెంకటరమణ సూచించారు. రాయదుర్గం సర్కిల్, కనేకల్లు మండల పరిధిలో రానున్న వినాయకచవితి పండుగ మరియు గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మరియు ఇతర మత పెద్దలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకట రమణ మరియు ఎస్సై నాగ మధు లు కనేకల్ పోలీస్ స్టేషన్ నందు శాంతి భద్రతల దృష్ట్యా పీస్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిలుపడానికి (కమిటీ) తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. విగ్రహాలు నిలుపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకోరాదు వినాయక విగ్రహాలకు నిర్వహకులే తగిన భద్రత (24 గంటలు) కల్పించుకొనవలయును. తప్పనిసరిగా నలుగురికి తక్కువ కాకుండా విగ్రహ రక్షణ కొరకు ఉండవలయును. బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదు. అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక విగ్రహాల వద్దగాని, లేదా నిమర్జనం రోజున గాని ఎలాంటి డీజేలు, డ్యాన్స్ ప్రోగ్రాములు. నిర్వహించకూడదు. మైక్ ఉపయోగించే వారు మైక్ పర్మిషన్ తప్పకుండా తీసుకొనవలయును. పర్మిషన్ లో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించవలేను. విగ్రహాల వద్ద బాక్స్ టైప్ సౌండ్ బాక్సులను మాత్రమే వాడవలేయును. డీజే సౌండ్ ఉపయోగించరాదు. మసీదు, చర్చిల సమీపములో విగ్రహ ప్రతిష్ట చేయువారు ప్రార్థనలు జరుగు సంధర్భములలో సౌండ్ తగ్గించాలి. విగ్రహాల వద్ద నిమజ్జనం ఊరేగింపు సమయం లో కొత్తవారు గాని, అనుమానిత వస్తువులు గాని ఉన్నచో వెంటనే సమీపం లో ఉన్న పోలీస్ అధికారులకు తెలియజేయవలెను. వినాయక విగ్రహాల వద్ద మరియు నిమజ్జనం వెళ్ళేటప్పుడు భక్తులు మత్తుపానీయాలు సేవించి ఉండరాదు. ఇందుకు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించి, తగు జాగ్రతలు తీసుకునవలెను. వదంతులను తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు. అవసరమైనచో వెంటనే పోలీసు వారిని సంప్రదించాలన్నారు.



విగ్రహాల వద్ద పూజా మరియు ఇతర కార్యక్రమాలను రాత్రి 10 గంటల కల్లా పూర్తి చేసి ముగించవలెను. విగ్రహ ప్రతిష్టకు విద్యుత్ శాఖ ఇంజనీర్లచే అనుమతి పత్రము తీసుకుని తాత్కాలిక విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేసుకొనేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు. తీసుకొనవలెను. బంగారు మరియు విలువైన ఆభరణములను ధరించి వచ్చు మహిళలకు తగు జాగ్రత్తలు తీసుకొమ్మని మరియు ఇంటికి తాళం వేసి అందరూ ఒకేసారి విగ్రహాల వద్దకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విగ్రహాల వద్ద నోట్ బుక్ (పాయింట్ బుక్) తప్పక ఉండవలయును. పోలీసు వారు తనిఖీకి వచ్చినప్పుడు. నోట్ బుక్ చూపించవలయును. బీటు పోలీసు వారు అందులో సంతకము చేయవలెను. నిమజ్జనం రోజు, ఊరేగింపుకు వాడే వాహనాలకు ముందస్తు అనుమతి తీసుకుని, వాహనాలు తనిఖీ అయిపోయిన తరువాత ఊరేగింపు మొదలు పెట్టవలెను. నిర్వాహకులు: ప్రమాదములు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వినాయక విగ్రహము పెట్టిన వాహనము నడుపు డ్రైవర్ ఎటువంటి పరిస్థితులలో మద్యము సేవించరాదు మరియు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలయును. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే మంటపం వద్ద, దగ్గరలోని ముఖ్య కూడళ్ళ వద్ద, మరియు నిమజ్జనం చేయు ప్రదేశములలో సి.సి కేమరాలు ఏర్పాటు చేసుకోవాలి. వినాయక విగ్రహాల వద్ద దీపములు వెలిగించి వదిలేయడము వలన అగ్ని ప్రమాదము సంభవించు అవకాశము కలదు. కనుక మంటపములో దీపములు వెలిగించి అని పూర్తిగా ఆరి పోయే వరకు నిర్వాహకులు దగ్గర వుండవలెను. వినాయక ఉత్సవ మండపముల వద్ద ఇసుక బకెట్లు, నీళ్ళ డ్రమ్ములు సిద్ధముగా ఉంచవలెను. దీని వలన ఏవైనా అగ్ని ప్రమాదము జరిగినచో వెంటనే ఆర్పివేయవచ్చును ఎప్పటికప్పుడు పోలీసువారు ఇచ్చు ఆదేశాలను తప్పక పాటించాలి. పై సూచనలను తప్పనిసరిగా పాటించి వినాయక చవితి పండుగ ఉత్సవములు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు మెరుగైన భోజనం అందించే దిశగా కృషి చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

చర్చించడం జరిగిందని, గత నెల ఆగస్టు 30వ తేదీన బుక్కరాయసముద్రం, రోటరీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తనిఖీ చేయడం జరిగిందని,ఈ సమయంలో మధ్యాహ్నం భోజనం తాను కూడా చేయడం జరిగిందని భోజనం బాగుందని అందులో గమనించింది ఏమంటే ఆకు కూరలు ఉన్నవి కానీ ఆకుకూరలు ఇంకా ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు. తనిఖీ సందర్భంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో చాలాసేపు మాట్లాడటం జరిగిందని వారిలో చాలామంది పులిహోర ని, వెజ్ పలావ్ ఇష్టపడడం లేదని తెలిసింది. ఒక్కొక్క ప్రాంతాలలో ఒక్కొక్క విధంగా ఆహారపు అలవాట్లు ఉంటాయని దానికి అనుగుణంగా వారికి కావాల్సిన, ఇష్టపడే, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు ఈ సదస్సు నందు చర్చించి అందరి సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేసి ఇంకా మెరుగైన పౌష్టికాహారం ఇచ్చేందుకు కృషి చేసేందుకు తోడ్పడుతుందని తెలిపారు.

అలాగే ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెట్స్,మిడ్ డే మిల్స్ ఏజెన్సీ వారు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు అందరూ కలసి చర్చించి ఇంకా మెరుగైన భోజనం అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు ప్రతి జిల్లాలో స్కూళ్లను సందర్శిస్తున్నారని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. అలాగే మిడ్ డే మీల్స్ ఏజెన్సీ వారు వారికున్న ఇబ్బందులను తెలపాలని, సలహాలను తెలపాలని చెప్పారు. వంట చేయుటకు ఎన్ని సిలిండర్లు నెలకు నివేదిక తయారుచేసి పంపించే విధంగా చూడాలన్నారు. కోడిగుడ్లను ఉడికించిన గుడ్లే కాకుండా, ఆమ్లెట్, ఫ్రై లా చేస్తే పిల్లలు ఇష్టపడి తింటారని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది పిల్లలు తక్కువ బరువుతో, సన్నగా ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో తెలపాలన్నారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయుటకు స్థలం ఉన్నట్లయితే మధ్యాహ్నం భోజన కూరగాయలు పండించుకొనుటకు వీలుగా ఉంటుందని అలాంటి స్కూల్ లను గుర్తించాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సు నందు అన్ని విషయాలను చర్చించి మెరుగైన మధ్యాహ్నం భోజనం కోసం సలహాలు సూచనల తో నివేదికలు ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో వరలక్ష్మి, ఏపీసి నాగరాజు, ఎంఈఓలు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెట్స్,మిడ్ డే మిల్స్ ఏజెన్సీ వారు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రైల్వేవారు నిర్మించిన అడ్డు గోడను తొలగించాలి

## ఎడిఆర్ఎంకు గుమ్మనూరు నారాయణ స్వామి వినతిపత్రం అందజేత

**గుంతకల్లు అర్బన్, మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎం ఆఫీస్ కు వెళ్లి, సమస్యలపై సమస్యలపై ఎడిఆర్ఎం యు. సుధాకర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ డి ఆర్ ఎం తో మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం నందు రైల్వే వారు గోడ నిర్మించినందువల్ల, మస్తాన్ పేట, బెంచి కొట్టాల, భాగ్యనగర్, కొత్తకోటల, పోర్టర్ లైన్, విద్యానగర్ వన్, విద్యానగర్ 2 ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి స్కూలుకు పోవడానికి, రైల్వే ఆసుపత్రికి వెళ్ళడానికి, రైల్వే స్టేషన్ కి వెళ్ళడానికి, డిఆర్ఎం కార్యాలయానికి వెళ్లడానికి, రైల్వే ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సందర్భంగా తెలియజేస్తూ, సత్వరమే రెడ్ ట్యాంక్, మస్తాన్ పేటకు మధ్యన ఉన్న అడ్డు గోడను తొలగించాలని ఏడిఆర్ఎంకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, గుంతకల్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కౌన్సిలర్ నగేష్, మాజీ కౌన్సిలర్ల అంజి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తరారి మస్తానప్ప, అవార్డు ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆహ్వాన కమిటీ జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ ని ఆహ్వానిస్తున్న ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రామాంజనేయులు, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్.**

■ అనంతపురం విద్య మేజర్ న్యూస్

# పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల వ్యవసాయాధికారి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉన్నటువంటి ఎరువులు దుకాణాలు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర, వరసిద్దేశ్వర, శ్రీ రంగ, పద్మావతి, మారుతితో పాటు పలు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడము జరిగిందని మండల వ్యవసాయాధికారి కె స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతులు లేని ఎరువులు, పురుగు మందులను విక్రయించకూడదని, ఎరువులు, విత్తనాలను ఎంఆర్పి ధరలకే విక్రయించాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించటంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని లేని పక్షంలో లైసెన్సును రద్దు చేస్తామని, దుకాణముల నిర్వాహకులను మండల వ్యవసాయ అధికారిణి కె.స్వాతి హెచ్చరించారు. అలాగే ఎరువులు, పురుగు మందుల దుఖానాల్లో ధరల పట్టికను తప్ప నిసరిగా ఏర్పాటు చేయాలని, స్టాక్ ఎంతమేర విక్రయించారు, నిలువ ఎంత ఉందన్న వివరాలను ప్రతి నెల అధికారులకు తెలి యజేయాలని సూచించారు. అనంతరము స్టాకు రిజిస్టర్లు, బిల్లు బుక్కులను, రికార్డులను పరిశీలించి వరసిద్ధేశ్వర షాప్ నందు రికార్డు సరిగా లేని కారణము చేత రూ.35, 200లకి స్టాప్ సేల్ ఇవ్వడము జరిగినదని మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కళ్యాణదుర్గం కేంద్రంగా సెప్టెంబర్ 19, 20 తేదీలలో జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు చందు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఎస్సీ వసతి గృహం ఆవరణంలో సంబంధిత కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరోచితంగా పోరాడి బ్రిటిష్ వలసదారులను తరిమి కొట్టిన భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ఆశయ సాధన కోసం ఏర్పాటు అయిన అఖిలభారత విద్యార్థి సమాఖ్య జిల్లా నిర్మాణ మహాసభలు కళ్యాణదుర్గంలో జరుగునున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. విభజన హామీల్లో భాగంగా జిల్లా సెంట్రల్ యూనివర్సిటీ, కడప ఉక్కు పరిశ్రమ నిధులు కేటాయించాలని తెలిపారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న ప్రధాని నరేంద్ర మోడీ, ఉద్యోగులకు కనీసం ఉపాధి, ఉద్యోగ కల్పన ఊసే లేదని విమర్శించారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ బిజెపి మతోన్మాద కాషాయీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు. ఎన్నికల హామీలో భాగంగా జీవో నెంబర్ 77 ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అన్ని రకాల ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు హరుణ్ రషీద్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జనసేన నాయకులు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ నాయకులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా జనసేన నగర కార్యదర్శులు లాల్స్వామి, వల్లంశెట్టి రమణ, నాయకులు విజయ్ రాయల్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షిస్తామని పేర్కొన్నారు. జనసేన అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ టి సి వరుణ్ ఆదేశాల మేరకు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని లాల్ స్వామి, వల్లంశెట్టి రమణ అన్నారు.



## వరదొచ్చినా ప్రమాదం లేకుండా
# పూడిక తీత పూర్తి చేయండి

### నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావము మరోసారి ఉందని వాతావరణ శాఖ చెబుతుండడంతో అనంతపురంలో ప్రధాన మురుగు కాలవల్లో ఎక్కడ పూడిక లేకుండా పూడికతీత పనులు వేగంగా పూర్తి చేయాలని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నగర పరిధిలోని సోమనాథ్ నగర్,రజక నగర్,కైలాసం బ్రిడ్జ్,నడిమి వంక, జనశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం పూడికతీత పనులు నగరపాలక ఆధ్వర్యంలో చేపట్టారు. నడిమి వంక ప్రాంతంలో సోమనాథ్ నగర్ వద్ద ఉన్న బ్రిడ్జి వద్ద పూడిక ఉండడంతో వెంటనే పూడిక తీత చేపట్టి మురుగునీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని నగరపాలక అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ వర్షాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలలో భాగంగా ఎక్కడా వంకలు,కాలవలలో నీరు నిలవకుండా ఉండేందుకు నగరపాలక పరిధిలోని కాలువల్లో వ్యర్థాలు తొలగిస్తున్నామని తెలిపారు. కల్వర్టుల వద్ద, బ్రిడ్జిల వద్ద వ్యర్థాలు నిలబడి ఉండడంతో నీరు ముందుకు వెళ్లకుండా లోతట్టు ప్రాంతాలకు వెళ్లే ప్రమాదం ఉందని ముందుగా ఆ వ్యర్థాలను తొలగించాలన్నారు. నగర పరిధిలో పూడికతీత పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను మేయర్ వసీం ఆదేశించారు. ప్రజలు కూడా వ్యర్థాలను కాలువల్లో వేయడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తుందని, నీరు నిలబడి ఉండడం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ శ్రీహరిబాబు, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, శ్రీనివాసులు, ఇషాక్, ఏసిపి హరిప్రసాద్ , డిఈ రవీంద్రారెడ్డి , వైసీపీనాయకులు రామచంద్ర , కాకర్ల శీనా తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా గౌరసంద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద శుద్ధ పాడ్యమి మంగళవారం బెలుగుప్ప గ్రామం నందు కొలువదీరిన తల్లి సకల సంపత్ప్రదాయిని అయిన శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవత ఆలయంలో వార్షిక పూజోత్సవ ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు ధ్వజ రోహణం పూజార్లచే నిర్వహించారు అనంతరం 8:15 కు శ్రీ మారెమ్మ దేవతకు అభిషేకం, అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలు, 8:45 నుండి కండోల స్వీకారం (మెరివణి బుట్టను తెచ్చుట) నిర్వహించారు. శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి వడ్డీ బియ్యం భక్తుల నడుమ ఉరులు వాయిస్తూ తీసుకోరాడం జరిగింది. అనంతరం ఒడిబియ్యం సమర్పణ అయిన తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకారము చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. తర్వాత మహా మంగళహారతి నిర్వహించారు. 11గంటల నుండి పురవీధుల గుండా అమ్మవారి ప్రభ ను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం ఒక గంట నుండి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన అనంతరం మంగళహారతి నిర్వహించారు. రాత్రి 8:30 నుండి భజన కార్యక్రమంలు నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి ఉపాసకులు, భవాని దీక్షాపరులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జగజ్జనని మారెమ్మ దేవతను అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగాణం కిటికిటలాడింది.

# నేత్రదానం.. మహాదానం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నేత్రదానం మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం శాఖ ఆధ్వర్యంలో 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం సందర్భంగా భారీ అవగాహన ర్యాలీ నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, హాజరై ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుండి మొదలై టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా తిరిగి టవర్ క్లాక్ వరకు చేరుకోవడం జరిగింది. ర్యాలీ ఆద్యంతం నేత్రదానంపై అవగాహనా పిలుపులతో, ప్లకార్డులతో చైతన్యం కలిగించే విధంగా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత మరియు స్వచ్ఛంద సంస్థలు సభ్యులు, కెఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల, ఎస్ఎస్ఎస్ జూనియర్ బాలిక కళాశాల, అఫలాట్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల అలాగే గవర్నమెంట్ కాలేజీ విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంధత్వ నివారణ కోసం పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు సదస్సులు నిర్వహించి నేత్రదానంపై అవగాహన కలిగించాలని, అందత్వ నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మరణానంతరం 6 గంటల లోపల నేత్రాలను సేకరించి కంటి చూపు లేని వారికి ఇద్దరకు కంటిచూపు కలిగించి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలోనే ఐ బ్యాంక్ ఏర్పాటు జరుగుతోందని, దీనికి జిల్లాలోని ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. త్వరలోనే ఒక డెడికేటెడ్ ఫోన్ నెంబర్ ఐ డొనేషన్ కోసం ప్రారంభిస్తామని, ఈరోజే నా కుటుంబం మొత్తం ఐ డొనేషన్ ప్లెడ్జి ఫారం నింపుతున్నానని, ప్రజలు కూడా నేత్రదాన దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం స్థానిక పెన్షనర్ల భవనములో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు నందు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం సేకరించిన నేత్రాలను ఎల్ వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించటం జరుగుతుందని, జిల్లాలో స్థానికంగా ఐ బ్యాంకు ఏర్పాటు ద్వారా జిల్లాలోని వారికి ఉపయోగపడటానికి దోహదమవుతుందని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరు నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ ర్యాలీ మరియు అవగాహనా సదస్సు నందు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా.ఈబీ.దేవి, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పాల్, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర రావు, జిల్లా అంధత్వ నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సైదన్న, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా.మనోరంజన్ రెడ్డి, ఆపిల్ ఐ కేర్ డాక్టర్ జగన్ మోహన్, సీనియర్ కంటి వైద్య నిపుణులు డా.అక్బర్, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పెద్దన్న గౌడ్, డా.భవాని, డా.భాను కిరణ్, రెడ్ క్రాస్ మేనేజింగ్ మెంబర్లు డా.జనార్ధన రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆలంబన జనార్దన్, అప్ప సుధీర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.దివాకర్ రెడ్డి, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.గిరిధర్, విష్ణు ప్రియా, విజయ లక్ష్మి, జైను బేగం, పెన్షనర్ల అసోసియేషన్ మెంబర్లు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలపై
# ఆసక్తి చూపాలి

### ఉద్యానవన పంటలలో ఆదర్శంగా నిలిచిన రైతుల పంట పొలాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వచ్చే విధంగా ఉద్యానవన పంటలు పై ఎక్కువ ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు సూచించారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని, నాగులూరు వద్ద రైతు వెంకటేశ్వర్ రెడ్డి మామిడి తోట అల్లనేరేడు తోట, మామిడి తోటలలో అంతర్ పంటలైన టమేటా, గోంగూర, మునగ, మిరప పంటలను పరిశీలించారు, బత్తలపల్లి మండలంలోని దాదాసాహెబ్, హిదయ తుల్లా, చీని తోట పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు,ఉద్యాన పంటలలో మంచి ఫలితాలు సాధించి మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.
అంతర్ పంటలు సాగు చేస్తున ధర్మవరం మండలం గొట్లూరు పంచాయతీకి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పది ఎకరాల పొలంలో ఎంఐ డి హెచ్ పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పథకం ద్వారా అంతర్ పంటలు వేసి మామిడి, నేరేడు, టమేటా, మునగ పంటల సాగు చేయుచున్నానని తెలిపారు. బోరులో నీరు తక్కువగా ఉంది అందుకు నేను ఉద్యానవన పంట లపై ఆసక్తి చూపుతున్నానని కలెక్టర్ కి వివరించారు. అంతకుమునుపు వేరుశనగ ,కంది, పంటలు వేసి నష్టాలు చూడడం జరిగిందని తెలిపారు. మామిడి మొక్కల మధ్య దూరం ద్వారా టమాటా పంటను వేశానని, డ్రిప్ కంపెనీ, సబ్సిడీ వివరాలను జిల్లా అధికారుల నుండి తెలుసుకొని వారి ద్వారా మంచి పంటలు పండించుచున్నానని జిల్లా కలెక్టర్ కు రైతు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బత్తలపల్లి మండలంలోని దాదాసాహెబ్ ఛీ నీ పంటను కలెక్టర్ పరిశీలించారు . అనంతరం జిల్లా కలెక్టర్ రైతు తో మాట్లాడుతూ చీని పంటను ఎందుకు వేశావని అడగగా వేరుశనగ తో ఆదాయం తక్కువగా ఉన్నందున ఉద్యానవన అధికారుల సహకారంతో చీని పంటను సాగు చేయడం జరిగిందని అని తెలిపారు. నాకున్న మూడు ఎకరాలలో చీని పంటను వేయడం జరిగిందని. నాకున్న ఛీ నీ తోటలో సంవత్సరానికి 50వేల రూపాయలు ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి, మోసంబి, మరియు సాత్ గుడి రకాల సాగులను తెలుసుకొని, మార్కెటు వివరాలను తెలుసుకొని, అనంతపురం మార్కెట్కు, బెంగళూరు మార్కెట్ కు ఛీ నీ పండ్లను పంపిణీ చేయుచున్నానని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో, డివిజన్, మండల, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల విందులో ఆదిగానిపల్లి నాయకులు





**కనేకలు, మేజర్ న్యూస్ :** పరిటాల సునీతమ్మ ఇంటి నందు జరిగే నరసన్న కోట ముత్యాలమ్మ దేవర జాతర భోజనానికి కనేకల్ మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తిప్పేస్వామి మాట్లాడుతూ నసనకోట ముత్యాలమ్మ దేవర జాతర వెంకటాపురం పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరాములు ఇంటి నందు విందు భోజనానికి వెళ్ళమన్నారు. వారు ఎంతో ప్రేమ ఆప్యాయతతో పలకరించారన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట నాగేశ్వరరావు, బిజెపి నాయకులు తిప్పేస్వామి, రామన్న సర్పంచ్ రుద్రమని, వై తిప్పేస్వామి, నాగేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజనఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్2కు ఘన స్వాగతం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిజిహెచ్ నందు నర్సింగ్ సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 గా ప్రమోషన్ తీసుకున్న కల్లేటి నాగమణి ని కలిసి పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. అంతకు ముందు గ్రేడ్ వన్ నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి మరియు గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని జీ 2 క్యాప్ నీ తొడిగి నూతన బాధ్యతలను వివరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందు పద్మజ గీతలక్ష్మి ,కోకిల చాముండేశ్వరి, సుజాత, అంజన,ఉష ,అలివేలు మంగమ్మ ,జరీనా, జమున నీలిమ, మునిలలిత,లక్ష్మి, సుప్రియ, చంద్రకళ, ప్రియాంక, సుమలత,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన వన్ టౌన్ సిఐ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా వన్ టౌన్ నూతన సీఐ రాజేంద్ర నాథ్ యాదవ్ కలిశారు. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# వినాయక చవితి మండపాల ఏర్పాటుకు సింగల్ విండో క్లియరెన్స్ విధానం

## - ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి మండపాల ఏర్పాటుకు సరికొత్త నూతన పద్ధతిని ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో వినాయక చవితి మండపాలు ఏర్పాటు కొరకు ప్రజల వెసులుబాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఈ క్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పలు విషయాలు నిర్వాహకులకు తెలియజేశారు. పోలీస్, అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతి ఇవ్వడమే సింగిల్ విండో విధానం యొక్క ముఖ్య ఉద్దేశం. మండపాల ఏర్పాటుకు నిర్వహించే నిర్వాహకులకు 7995095800 అను చరవానికి వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే, విధి విధానాలను రిప్లై వస్తాయి. %న్జూ//:స్త్రుఅవంఫ్ట్రబ్యిఖ.అవ్% అనే వెబ్సైట్ కార్యనిర్వాకు వివరాలకు సబ్మిట్ చేయాలి. ఇంతకు మునుపు ఆఫీసు చుట్టూ తిరగకుండా , తద్వారా తమ దగ్గరలో ఉండే మీసేవ కేంద్రం నందు తగిన రుసుమును చెల్లించి, ఆ రసీదును వెబ్సైట్లో అప్లోడ్ చేయించి, దీంతో ఎస్ హెచ్ ఓ వాటిని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్ఓసి , పత్రం ( నిరభ్యంతర పత్రం ) తమ పరిధిలో ఉండే ఎస్ హెచ్ ఓ జారీ చేస్తారన్నారు. ఈ నూతన పద్ధతిని మండల ప్రజలు గమనించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# అదనపు సీట్ల భర్తీకి నేడు ప్రవేశ పరీక్ష

**- పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, అధార్‌కార్డు తీసుకురావాలి**

**- అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాలోని ఎనిమిది అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8 తరగతులకు మంజూరైన అదనపు సీట్ల భర్తీ కోసం ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు బుధవారం ఆయా పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. 3వ తేదీ సాయంత్రం 4గంటల వరకు రెండు బాలుర పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో 41 అదనపు సీట్లకు గాను 558 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని, ఆరు బాలికల పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో 62 అదనపు సీట్లకు గాను 644 ధరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. సీట్ల కోసం ధరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను బుధవారం ఉదయం గంట ముందుగా 10 గంటలకే సంబంధిత పాఠశాలలకు హాల్‌టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. ప్రవేశ పరీక్ష విద్యార్థి చదివిన ముందు తరగతి సిలబస్‌లో 50 మార్కులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. సీట్ల భర్తీ పూర్తిగా మెరిట్ ఆధారంగా జరుగుతుందని, సీట్ల ట్రన్స్‌ఫర్‌కు అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. అనంతపురం రూరల్ - 5 సెక్టర్ పరిధిలోని సోమనాథ్ నగర్ 1, 2 వ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిడిపిఓ ధనలక్ష్మి, సూపర్వైజర్ జయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌష్టి కాహార మాసోత్సవాన్ని పురస్కరించుకొని గర్భిణులు బాలింతలు చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారికి అన్నప్రాసన చేశారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణు లు రక్తహీనతను అధిగమించడానికి ఆకుకూరలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు . అలాగే అంగన్వాడీ కేంద్రాలలో అందించే కోడిగుడ్లు పాలు వంటి పోషకాహారాన్ని గర్భిణులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో మంచిదని తెలిపారు. రక్తహీన తను అధిగమిస్తే సురక్షిత ప్రసవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహబూబ్ బి, సీతమ్మ, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

## - పంటలకు సోకే తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట లను పరిశీలించారు. పంటల్లో తీసుకోవా ల్సిన జాగ్రత్తలను ప్రధాన శాస్త్ర వేత్త( వేరుశనగ) ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ భాస్కర్ రెడ్డి, పుట్టపర్తి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కే రామ సుబ్బయ్య, కదిరి ఏడిఏ సత్య నారాయణ లు ఓడిసి మండలంలో పర్యటించారు. ఒడిసి మండలంలోని మామిళ్లకుంటపల్లి గ్రామంలో ఉన్న వేరు శనగ, కంది, మొక్క జొన్న పంటలను వారు పరిశీలించారు వేరు శనగ పంట ప్రస్తుతము కాయ అభివృద్ధి దశలో ఉందని, వేరుశనగకు మచ్చ తెగులు ఆశిం చాయని, దీని నివా రణకు ఎహె క్సకొన జోల్ 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచిం చారు. అలాగే కంది పంట ప్రస్తుతం 60 రోజుల పంట ఉన్నది. 60 రోజులకు ప్రొఫె నోఫాస్ రెండు మిల్లీ లీటర్లు లేదా ఓ మైట్ ఒక మిల్లీలీటరు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలాన్నారు. మొక్కజొన్న పంట విత్తనము కంకి ఏర్పడే దశ నుంచి



విత్తనం అభివృద్ధి దగ్గర వరకు ఉందని, 60 రోజులకు యూరియా 50 కిలోలు, 25 కిలోల పోటాష్ ఎరువులను వాడవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ మండల వ్యవసాయ అధికారితోపాటు ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు..

**- జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమశాఖల డి.డి కుష్బు కొఠారి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విధుల నిర్వహణలో వార్డెన్లు, ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల డి.డి కుష్బు కొఠారి సూచించారు. మంగళవారం పెన్నార్‌భవన్‌లోని సమావేశ భవనంలో జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల వార్డెన్లు, ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్లూవోలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.డి మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళిక అమలులో నిర్దేశించిన లక్ష్యాలను వార్డెన్లను సకాలంలో పక్కాగా అమలు చేయాలన్నారు. వార్డెన్లు డ్యూటి సమయంలో కచ్చితంగా హాస్టల్లో ఉండాలని, సమయపాలన పాటిం చకపోతే చర్యలు తప్పవన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హాస్టల్లో రెగ్యులర్‌గా హెల్త్ క్యాంపులు నిర్వహించేలా సంబంధిత పీహెచ్‌పీఎస్, సీహెచ్‌ఎసీ వైద్యులను సంప్రదించాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో హాస్టల్లో రూ.1.33 కోట్లు ప్రాధాన్యత క్రమంగా అత్యవసరమైన మరమ్మత్తులు ఇప్పటికే జరుగుతున్నాయని, త్వరలోనే బీసీ సంక్షేమ హాస్టళ్లల్లో మరమ్మతులకు జిల్లా కలెక్టర్ డిఎంఎఫ్ ఫండ్ కింద రూ.3.35 కోట్లు నిధులు మంజూరు చేశారని, త్వరలోనే వీటికి పనులు ప్రారంభమవుతాయని డి.డి తెలిపారు. మరమ్మత్తులు విషయంలో వార్డెన్లు దగ్గరుండి హాస్టళ్లకు కావాల్సిన పనులను చేయించుకోవాలని సూచించారు. . సివిల్స్ రైట్ డైను



తప్పనిసరిగా నిర్వహించాలని డి.డి వార్డెన్లకు సూచించారు. ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు కూడా హాస్టళ్లను రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు రిపోర్టులు అందచేయాలని, ఏవైనా సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని డి.డి తెలిపారు. అనంతరం వార్డెన్ల అసోసియేషన్ నాయకులు క్షేత్రస్థాయిలో హాస్టల్లో నెలకొన్న సమస్యలు,వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలు డి.డికి వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూవోలు దామోదర్‌రెడ్డి, రామ్మోహన్, రాదిక, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటిం డెంట్ నాగరత్నమ్మ, ఏబీసీడబ్ల్యూవోలు సుభాషిణి, రంగమ్మ, గంగ్రాది, బీసీ వార్డెన్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతీప్రసాద్, ప్రధాన కార్యదర్శి సునీత, ఎస్సీ వార్డెన్ల అసోసియేషన్ నాయకులు భాస్కర్‌రెడ్డి, సూర్యాం జినేయులు, జిల్లాలోని సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల వార్డెన్లు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరదలను ముందస్తు అంచనా వేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## - వైఎస్ఆర్‌సీపీ ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వరద ముంపు ముందస్తు అంచనా వేయడం లో కూటమి ప్రభుత్వం విఫలం కావడంతో విజయవాడ నగరం వరదలతో అతలాకుత లమైందని వైఎస్ఆర్‌సీపీ ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ వరదలను ముం దస్తుగా నియంత్రిం చడం లోనూ, విజయ వాడ అమరావతి బాధితులను ఆదుకోవడం లో ముందస్తు హెచ్చరికలు చెయ్యడంలో ప్రభుత్వం గోరంగా విఫలం అయ్యిందని




అన్నారు. అన్ని వాతావరణ సంస్థలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం పేడచెవిన పెట్టిందన్నారు. ఇప్పటికి కూడా సగం విజయవాడలో కనీసం మంచినీళ్లు ఆహారం కూడా దొరకలేదు అన్నారు.పిల్లలకు పాలు కూడా లేకుండా నిస్సహాయ స్థితిలో వదిలేశారన్నారు.25 లక్షల జనాభా ఉన్న విజయవాడలో 10 సహాయకేంద్రాలు ఎలా సారిపోతాయి అని ప్రశ్నించారు.లక్షల ఎకరాల్లో పంటపొలాలు నీట మునిగాయ న్నారు. కృష్ణలంక లో కట్టిన గోడ వలన వందల ప్రాణాలు ఎంతో ఆస్తి నష్టాన్ని నివారించాయన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందస్తు ప్రణాళికలో భాగంగా రిటైల్ వాల్ కట్టి ఏకంగా 12 లక్షల క్యూసెక్కుల నీటిని తట్టుకునేలా పటిష్టమైన నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేల్కొని పేద ప్రజలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# 10న జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నీలం సంజీవరెడ్డి క్రీడా మైదానంలో ఈనెల 10వ తేదీన అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అడహాక్ కమిటీ సభ్యులు ఇస్మాయిల్, రవికుమార్, సుదర్శన్ లు తెలిపారు. ఈ సందర్భంగా అండర్ 14, అండర్ 16, అండర్ 18, అండర్ 23 విభాగాలలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. 90522 88643, 94944 34767, 90004 63246 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా ఎంపి బీకే జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** హిందుపురం పార్లమెంటు ఎంపి, పెనుకొండ మాజి ఎమ్మెల్యే బికే పార్ధసారథి జన్మదిన వేడుకలు ఘనంగ అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం నియోజకవర్గంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ ఆవరణంలో సోమందేపల్లి కి చెందిన కత్తి మారుతి 65 కేజీల కేక్‌ను ఎంపీ బీకే పార్ధసారథి చేతుల మీదుగా కట్ చేయించి కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. అదేవిధంగా అక్కడికి విచ్చేసిన అభిమానులందరికీ ప్రసాదాలను పంపిణీ చేశారు. అంబేద్కర్ ఆవరణమంతా పటాకుల పేల్చి ఒక సందడి వాతావరణం నెలకొల్పారు. అనంతరం సోమందేపల్లి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మన పార్లమెంట్ సభ్యులు బి కే పార్ధసారథి జన్మదిన వేడుకలు సందర్భంగా కత్తి మారుతి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు కత్తి మారుతి మాట్లాడుతూ బి కే పార్ధసారథి తమ అభిమానిని ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం తమకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నెన్నో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలలో వైద్యాధికారులు, నర్సులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ బీకే జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** హిందుపురం పార్లమెంటు ఎంపి, బికే పార్ధసారథి జన్మదిన వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం నియోజకవర్గంలోని సోమందేపల్లి పార్ధసారథి వీరాభిమాని నక్కలగుట్ట నివాసి గోపాల్ యాదవ్ ఇంటి సమీపంలో బీకే పార్ధసారథి 65వ జన్మదిన వేడుకలు మండల నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ముఖ్యులుగా పార్ధసారథి కుమారుడైన సాయి హాజరయ్యారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గోపాల్ యాదవ్‌ను సాయి అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తో పాటు తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరి, బోరుగోపాల్, జెసిబి మారుతి, పందిపర్తి భాను, అశ్వర్ధ, నాగమణి, రామచంద్ర, గుట్టె గోవింద్, ఎమ్మార్పీఎస్ నాయకులు సూరి, మహేంద్ర, ఓబులేసు, రవి, రామానుజ చారి, భక్తర్, కబాబ్ అంజి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన సిఐ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మడకశిర రోడ్డులో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్ధసారథి జన్మదినం సందర్భంగా సిఐ రాఘవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్ధసారథి 64వ జన్మదినం సందర్భంగా భారీ జన సమీకరణ హాజరు కావడంతో సిఐ రాఘవన్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## ఎంపీకి శుభాకాంక్షలు

**- ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమం సంఘంతరపున పార్లమెంటు ఎంపీ బికే పార్థసారథికి పుట్టినరోజు సందర్భంగా వాళ్ళ స్వగృహముకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురంకు వెళ్లి వెంకటేశ్వర స్వామి ఫోటో, పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర కావేటి ఉమామహేశ్వరీ, ఆర్గనైజేషన్ సెక్రెటరీ దేవరకొండ ఉమా శంకర్, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుజ్జల రమణ, కిషోర్ శివారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నాయకుడి భౌతికాయానికి నివాళి

**- మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగులూరు శంకర్ రెడ్డి కుమారుడు వికాష్ కుమార్ రెడ్డి గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శంకర్ నారాయణ పట్టణంలోని జేఏసీ కాలనీ వారి స్వగృహం వద్దకు వెళ్లి వికాస్ రెడ్డి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వైసీపీ నాయకుడు శంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ వికాస్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌకధాన్యపు డిపోలు ప్రారంభం



**పామిడి, మేజర్ న్యూస్** పట్టణంలోని 2, 6వ ప్రభుత్వ చౌకధాన్యపు డిపోలను మంగళవారం గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా నిత్యవసర సరుకులు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎం పీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబాబాషా, నాయకులు శివ, గోపాల్, రాజు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**బత్తలపల్లి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి కే పార్ధ సారథి పుట్టినరోజు సందర్భంగా పలువురు బత్తలపల్లి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అనంతపురంలోని ఆయన స్వగృహంలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి, పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంజ సురేంద్ర నాయుడు, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, బొజ్జి, ముదిగుబ్బ మాజీ మండల కన్వీనర్ రమేష్ బాబు, అశ్వత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బకాయిపడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా నీటి పథకం కార్మికులకు బకాయి పడ్డ ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సత్యసాయి నీటి కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సత్య సాయి వాటర్ ట్యాంక్ వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకుంది. నీటి ట్యాంకు వద్ద కార్మికులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు నీటి పథకానికి బడ్జెట్ వెంటనే కేటాయించాలని వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సత్యసాయి నీటి పథకం పనిచేస్తున్నప్పటికీ తమకు ఎలాంటి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు వేతనాలు చెల్లింపు తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## కొత్త ఓటర్ నమోదు, తొలగింపులపై బిఎల్ఓలకు అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గోరంట్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గోరంట్ల మండలంలోని బూతు లెవల్ అధికారులకు మరియు సూపర్వైజర్లకు తహశీల్దార్ రెడ్డి శేఖర్, మరియు ఎంపీడీవో రఘునాథ గుప్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశమునకు పెనుకొండ నియోజకవర్గ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ బి హనుమంతు, పెనుకొండ నియోజకవర్గ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సి గణేష్ కుమార్, గోరంట్ల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ సోమశేఖర్. సీనియర్ సహకులు ఇ నవీన్ కుమార్ హాజరై ఎస్ఎస్ఆర్ -2025లో భాగంగా హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ నందు కొత్త ఓటర్ నమోదు, తొలగింపులు అదేవిధంగా షిఫ్టింగ్ కరెక్షన్ గురించి బిఎల్ఓ లకు వివరించడం జరిగినది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ రఘునాథ్ గుప్త పరిశీలించడం జరిగింది. మండల పరిధి లోని బూదిలీ, బూదిలపల్లి గ్రామాలలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలిలతో మాట్లా డటం జరిగింది. వారికి చెల్లింపులు, పనిదినాల గురించి వారి నుండి విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఈ మోహన్, తేదేపా నాయకులు విక్రమ్ గౌడ్, విజ్జి తదితరులు పాల్గోన్నారు.

## పాము కాటుతో రైతు మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నల్లగోంధ్రాయనిపల్లికి చెందిన యువ రైతు రాంగోపాల్ (39) మంగళవారం పాము కాటుకు గురయ్యాడు. రోజులాగే పశువులను తొలుకుని పొలంలోకి వెళ్ళగ, పశువులకు మేత వేయడానికి గడ్డి కొస్తుండగ పాము రాంగోపాల్ ను కాటేయంతో ఆ రైతు మరణించాడు. భర్త మృతితో అతని భార్య రోదనలు మిన్నంటాయి. పేద రైతు కుటుంబం రోడ్డున పడింది నా కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు వెల్లడించారు. అదేవిధంగా అధికారులకు, నాయకులను సంబంధిత అధికారులను వెడుకున్నారు.

# నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ



మడకశిర,మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని రంగాపురం గ్రామంలో ఉన్న భూమానంద ఆశ్రమం లో మంగళవారం నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల ,శ్రీ శారదాదేవి పీఠాధిపతి జపానందస్వామి హాజరు అయ్యారు. వారికి భూమనంద స్వామి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆశ్రమం లో నిత్య అన్నదాన దానం కార్యక్రమం గుండుమల ప్రారంభించి, భక్తులకు తానే స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమం లో జపానందస్వామి స్వామి ,భూమానంధ స్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బి.కె పార్థసారథికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల కృష్ణయ్య



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ ఎంపీ బి.కె పార్థసారథి 65వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణయ్య. అనంతపురంలోని ఎంపీ బికే పార్థసారథి కి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల కృష్ణయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు సోమశేఖర్, మాజీ మండల కన్వీనర్ గోరు కోట్టి వెంకటేష్, కుల్లయప్ప, నాగేంద్ర నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

## ఆరు మంది పేకాటరాయుళ్లు అరెస్టు - రూరల్ సీఐ రాజ్ కుమార్



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మనూరు గ్రామం లో రంగనాథ స్వామి ఆలయం వద్ద మంగళవారం పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న రూరల్ సీఐ రాజ్ కుమార్ తన సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో రాజునాయక్,రమేష్ నాయక్, మంజునాథ్, శివన్న, నగేష్, హనుమాన్ పేకాటరాయుళ్ళను అరెస్టు చేశామని రూరల్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు. మిగతా 11 మంది పేకాట రాయుళ్లు పరారీలో ఉన్నారని,వారిని వీలైనంత తొందర్లోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు . ఈ దాడుల్లో భాగంగా వారి వద్ద 55,400రూపాయల నగదు లభ్యంకాగా,నాలుగు ద్విచక్ర వాహనాలు ,ఆరు మొబైల్ ఫోన్లు లభ్యమైనట్లు రూరల్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్న, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజ్ కుమార్ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో కూలి మృతి - 28 మందికి గాయాలు

తనకల్లు , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగసా నిపల్లి సమీపంలో బొలెరో సిమెంట్ కంటైనర్ ఢీకొని ఒక కూలి మృతి 25 మందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నల్లమాడ మండలం బొగ్గిటి వారిపల్లి, కాయల వాండ్లపల్లి, దొన్నికోట, సుబ్బరాయనిపల్లి, గూడమేకలపల్లి లకు చెందిన 32 మంది కూలీలు అన్నమయ్య జిల్లా ములకలచెరువు టమోటా బండిలో కూలి పని చేసుకొ నుటకు వెళ్లి పని ము గించుకొని మంగళ వారం తెల్లవారు జామున బొలెరో వాహనములో తిరుగు ప్రయాణంగా వస్తుండగా టూ వీలర్ ను తప్పించబోయి కదిరి వైపు నుండి వస్తున్న సిమెంట్ కంటైనర్ ఢీ కొనడం జరిగింది. ఇందులో గూడ మేకలపల్లికి చెందిన శంకరప్ప (56) అక్కడికక్కడే మృతి చెందగా, 28 మందికి తీవ్ర గాయాలు కాగా వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ధరణి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# క్షతగాత్రులకు ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పరామర్శ



**కదిరి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ములకలచెరువు టమోటో మండి లో రోజంతా పనిచేసే కూలీలు ఉపాధి కోసం వెళ్లి ఇంటికి వాహ నంలో వస్తున్న సమయంలో తనకల్లు మండలం కొక్కంటి సమీపంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై సుమారు 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారంతా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలానికి చెందిన వారు కావడంతో ఈ సమాచారం తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మంగళవారం కదిరి ప్రభుత్వ ఆసుప త్రిలో చికిత్స పొందు తున్న క్షతగాత్రులను వారుపరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు వద్దకు వెళ్లి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటామని ఆ కుటుంబాలకు హా మీ ఇచ్చారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైద్య అధికారు లను అడిగి తెలుసుకు న్నారు. వారికి మెరు గైన వైద్యం అందించా లని వైద్యులకు సూచించారు. మీరు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి కోరుకొంటున్నా నని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. నల్లమాడ మండలానికి చెందిన శ్రీదేవి ,రేణుక , సుమిత్ర ,అదెప్ప, రమణప్ప, అమర్నాథ్ ,నాగేంద్ర, ప్రసాద్ నాయక్ , రవికుమార్ ,ఉమేష్ ,నాగ రాజు ,శీను ,నరసింహులు తోపాటు గాయపడిన 24 మందికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి సుమారు 80 వేల రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి ,నల్లమాడ మండలం చెందిన టిడిపి కన్వీనర్ మైలే శంకర్ , పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక లాభం ఇస్తామని ప్రజలను మోసం చేసిన ముఠా నాయకుడు అరెస్ట్..

## - కదిరి డిఎస్పీ శ్రీలత



**కదిరి, మేజర్ న్యూస్:** సిగరెట్లు చక్కెర హెూల్ సేల్ వ్యాపారం చేస్తున్నామని, మీకు అధిక లాభం ఇస్తామని పలువురి నుండి పెద్ద మొత్తంలో నగదును ఇప్పించుకొని మోసం చేస్తున్న గార్లదిన్నె మండలం కొప్పలకొండ గ్రామానికి చెందిన ముఠా నాయకుడు టెన్త్ ఓబులేసు అలియాస్ మహేశ్వర్ రెడ్డి, అలియాస్ మనోహర్ రెడ్డి, అలియాస్ చత్రపతి, అలియాస్ సుబ్రమణ్యం శెట్టిని అరెస్టు చేసినట్లు మంగళవారం నల్లచెరువు మండల శివారులో కదిరి-మదనపల్లి జాతీయ రహదారిపై చక్రపాణి డాబా వద్ద అరెస్టు చేసినట్లు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి శ్రీలత తెలిపారు. పట్టణం లోని కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లోడి.ఎస్.పి శ్రీలత వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు సదరు ముఠా నాయకుడిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సదరు వ్యక్తి తో పాటు నార్పల మండలం కర్ణగుడికి గ్రామానికి చెందిన శివ, బెస్త సీనాలతో కలిసి 4 నెలల క్రితం నల్ల చెరువు మండలానికి వచ్చి సికిందర్ అనే వ్యక్తి ఇంటిని బాడుగ కు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో ఆఫీస్ ఏర్పాటు చేసి తాము బాగా డబ్బు సంపాదించే వారిగా ప్రజలను నమ్మించారని, ఆపై వారు నకిలీ బంగారు ఆభరణాలు, బ్రాస్లెట్ , ఉంగరాలు చైన్లు ధరించి నల్లచెరువు ప్రజలను నమ్మించినట్లు వివరించారు. మండల కేంద్రంలో బాగా డబ్బున్న వారిని మోసం చేయాలన్న ఉద్దేశంతో కర్ణాటకలోని సోలాపూర్ షుగర్ ఫ్యాక్టరీ నుండి చక్కె.రను తక్కువ ధరకు, అలాగే ఐటిసి సిగరెట్లను బెంగళూరు నుండి సిగరెట్ ప్యాకెట్ల ను తక్కువ ధరకు తెప్పిస్తామని నమ్మ బలికినట్లు తెలిపారు. ఆపై కదిరి ,పుట్టపర్తి, కొత్తచెరువు పరిసర ప్రాంతాలలో అమ్ము తామని తమకు అడ్వాన్సు గా డబ్బులు ఇస్తే తక్కువ ధరకు సరుకును డోర్ డెలివరీ చేస్తామని బాగా నమ్మించినట్లు పేర్కొన్నారు. నల్లచెరువుకు చెందిన నగేష్ అనే వ్యక్తి 100 బస్తాల చక్కెరను ఆర్డర్ చేయ గా, తాము కదిరికి వెళ్లి అక్కడ నుంచి బస్తా 2060 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి వాటిని నల్ల చెరువు తరలించి నగే ష్ అంగడికి ఒక బస్తా 1800 కు రూపాయలు అమ్మినట్లు తెలిపారు. అదేవిధంగా నల్లచెరువుకు చెందిన లక్ష్మీపతి అంగడికి 100 బస్తాల చక్కెర పాకెట్లు, 70 సిగరెట్ బండిల్లు తక్కువ ధరకు సరుకు ఇస్తామని కొంత మొత్తం అడ్వాన్సా గా తీసుకోవడంతో పాటు మరికొంతమందిని వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టించారని , తక్కువ సమయంలో వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన వారికి ఎక్కువ లాభం వచ్చినట్లు కొంత నగదు చెల్లించారన్నారు. అలాగే ప్రజలను నమ్మించేలా నల్లచెరువు మండలం దేవిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపల్లి బావాజీ చేత రిజిస్టర్‌లతో నమోదు చేయిస్తూ ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నీలకంఠా రెడ్డి నుండి విడతల వారీగా 90,00,000, హరినాథ్ రెడ్డి నుంచి 42,00 ,000, లతోపాటు నల్లచెరువు మండలానికి చెందిన 18 మంది నుంచి 2,26,34, 450లు మతాన్ని ఇప్పించుకుని కొంత మొత్తం పెట్టుబడిగా డబ్బులు ఇచ్చి వారికి వ్యాపారంలో లాభం వచ్చినట్లు నమ్మించారని, ఆ పై మోసంను ప్రారంభించినట్లు తెలిపారు. కొంతమంది పెట్టుబడి పెట్టిన వారు తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా, జూలై 23న పై ముగ్గురు వ్యక్తులు మండల కేంద్రం నుండి ఎవరికీ కనిపించకుండా గోవాకు వెళ్లిపోయినట్లు తెలిపారు. అక్కడ క్యాసీ నో, ఇతర జూదం ఆడినట్లు పేర్కొన్నారు. నల్లచెరువు గ్రామానికి చెందిన నీలకంటారెడ్డి మేరకు నల్లచెరువు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినప్పుడు డిఎస్పి వివరించారు.

ముఠా నాయకుడు నుంచి నకిలీ గోల్డ్ చేతి కడియం, చైను, 4 ఉంగ రాలు, రూ.460 ల రెండు రిజిస్టర్ల పత్రాల ను స్వాధీనం చేసుకున్న ట్లు సిఐ వివరిం చారు. దీనిపై గతంలో సత్యసాయి, అనం తపురం, కడప చిత్తూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలో మారు 24 చీటింగ్, దొంగతనాల కేసులు నమోదు అయ్యా యని, కొన్ని కేసుల్లో సైతం జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదలై నట్లు తెలిపారు. అలాగే నిందితుడి భార్య, మేనమా మపై సైతం కేసు లు నమోదు అయినట్లు డి.ఎస్.పి వివరిం చారు. నిందితుడు పై కేసు నమోదు చేసి పంపుతున్నట్లు తెలిపారు. సమావేశం లో సిఐలు నాగేంద్ర, డివి నారాయ ణరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామ సమీపన ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. వివరాలు లో కి వెళితే మద్దిపి గ్రామానికి చెందిన రామంజప్ప (45) కంచి సముద్రం గ్రామంలో పని ముగించుకొని మద్దిపి గ్రామానికి వెళుతుండగా రహదారి మలుపు వద్ద ద్విచక్ర వాహనంలో అదుపు తప్పి కింద పడడంతో స్థానికులు 108 సమాచారం ఇవ్వడం తో లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు.



# పరిటాల రవి ప్రజల మనిషిగా చిరస్థాయిగా నిలిచిపోయారు

- వెంకటాపురంలో పరిటాల వారి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- పలువురు ఎమ్మెల్యేలతో కలసి వెంకటాపురం వెళ్లిన దగ్గుపాటి..
- పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌తో ఆత్మీయ కలయిక..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, దివంగత టీడీపీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లోఎప్పటికీ చిర స్థాయికి నిలిచిపోతారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆహ్వానం మేరకు ఆయన వెంకటాపురం వెళ్లారు. ఎమ్మెల్యేలు గమ్మనూరు జయరాం, ఎంఎస్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి భవానీ రవి కుమార్ లతో కలసి ఆయన రామగిరి మండలం వెంకటాపురం వెళ్లారు. ముందుగా పరిటాల రవి ఘాట్ వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు పరిటాల సునీతను కలిశారు. పరిటాల ఇంట్లో చాలా సేపు నేతలంతా సందడిగా గడిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్ ఇతర ముఖ్య నాయకులతో కలసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ పరిటాల రవి అంటే తనకు ఎంతో అభిమానం అని.. ఆయన కూడా తనను ఆప్యాయంగా పలుకరించే వారన్నారు. ఆయన మరణించి ఇన్నేళ్లు అయినా ప్రజలు ఇప్పటికీ అభిమానం చూపిస్తున్నారన్నారు. పరిటాల రవి



ఆశయాల్ని ఆయన కుటుంబీకులు ముందుకు తీసుకెళ్తారని.. వెంకటాపురం ఈ జన సందడి చూస్తుంటే పాత రోజులు గుర్తుకొచ్చాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, రాయలసీమ బలిజ సంఘ యువజన అధ్యక్షుడు తొందపునాటి రమేష్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి , టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వెంకటాపురం గ్రామానికి తరలివెళ్లారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వైభవంగా ఎంపీ బికె పార్థసారథి జన్మదిన వేడుకలు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి 65 జన్మదిన సందర్భంగా పట్టణంలోని మడకశిర రోడ్డు వారి కార్యాలయం వద్ద కోలాహలంగా ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. పట్టణంలోని దర్గా సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకులు కట్ చేశారు. పట్టణంలో దర్గా సర్కిల్ లో నాయకులు యాపిల్ పండ్లతో గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి సోమందేపల్లి యువ నాయకుడు మారుతి అంబేద్కర్ సర్కిల్లో 64 కేజీల కేకను పార్థసారథి కట్ చేశారు. నియోజక వర్గమే కాక జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని మడకశిర రోడ్డులో మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు అభిమానులు గజమాలతో పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేసి అడుగడుగునా పార్థసారథికి స్వాగతం పలుకుతూ బాణాసంచ కాల్చుతూ తమ



అభిమానాన్ని కార్యకర్తలు చాటుకున్నారు. తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గమే కాక జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి వచ్చి పార్థసారథికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్, మాజీ ఎంపీపీ యశోద, కేశవయ్య, జీవీపీ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రోద్దం నరసింహులు, మాజీ జెడ్పిటిసి చిన్నపయ్య. బిజెపి నాయకుడు ఎనుమల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు రూరల్, ముదిగుబ్బ, ఓడి చెరువు, ఎన్‌పి కుంట, గాండ్లపెంట, నల్లచెరువు, తలుపుల, విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి

## ఆంగ్ల విద్యాభ్యాసానికి అంగన్వాడి సెంటర్లు తొలి మెట్టు – సిడిపిఓ

**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రస్తుత పరిస్థితులలో తెలుగుతోపాటు ఆంగ్ల విద్యాభ్యాసానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అలాంటి విద్యాభ్యాసం అంగన్వాడి సెంటర్లలో కూడా ఆట బొమ్మలతో పిల్లలకు విద్యాభ్యాసం గావిస్తున్నామని సిడిపిఓ రెడ్డి రమణమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా హిందూపురం డివిజన్ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని హస్నాబాద్ అంగన్వాడి సెంటర్లో పోషణ్ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు ఆట పాటలతో పాటు మంచి విద్యాబుద్ధులు, తెలుగు ఆంగ్ల విద్యా బోధన బోధిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అని తెలిపారు ,మంచి విలువైన బొమ్మలతో పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలుగు, ఆంగ్ల విద్యాభ్యాసం గావిస్తున్నామన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత విద్య భ్యాసం గావించి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారంటే అందుకు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడి సెంటర్ల విద్యాభ్యాసమే ప్రధాన కారణమని సిడిపిఓ అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శాంతి, అనిత, రాధా, అంగన్వాడి వర్కర్లు శైలజ, లక్ష్మి, సునీత, సుజాత, రాజేశ్వరి, మస్తాన్ బి, షాహిదా, అంగన్వాడి పిల్లలు తల్లులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో బుక్కపట్నం క్రీడాకారుల ప్రతిభ

బుక్కపట్నం మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాలికల ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున పాల్గొని 01 వ తేది నరసరావుపేట లో జరిగిన 18 వ ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు రెండవ స్థానం దక్కించుకుంది . విజయంలో కీలకపాత్ర పోషించినటువంటి సత్యసాయి బాలికల ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి యన్ లక్ష్మి , కె.శ్రీ కారుణ్య , క్రీడాకారులను , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యయురాలు ఎం వనజాక్షి , పిడి కే ఉషారాణి క్రీడాకారులకు కప్పును అందచేసి, సర్టిఫికెట్లు ప్రధానం చేసి , అభినందించారు .ఈ కార్యక్రమంలో ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూల ప్రసాద్ , ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.



## బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం

హిందూపురం మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక హిందూపురం పట్టణ లో గల రహదారుల భవనాల విశ్రాంతి గృహం నందు శ్రీ సత్యసాయి జిల్లా మహిళా మోర్చా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి అధ్యక్షత వహించారు, ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్ పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియ గురించి వివరించారు ,అలాగే కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు , రాయలసీమ జోనల్ మహిళా మోర్చా ఇన్చార్జ్ వి. విజయలక్ష్మి తో పాటి మరో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈ .భాగ్యలక్ష్మి గౌడ్ , 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి పాల్గోన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యత్వ సంయోజక్ ఏ.వి రమణ మూర్తి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ .రమేష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బడబాగ్ని అమరదేవేంద్ర , పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు , విక్టోరియా రాణి, ముంతాజ్ బేగం, లక్ష్మీ దేవమ్మ , రామాంజనమ్మ , అనిత , పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు , జి లక్ష్మి , మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ పార్ధసారథి జన్మదిన వేడుకలు





-కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం

-భారీగా తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలు అభిమానులు

-పెనుగొండ తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు అభిమానులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే. పార్థసారథి 65వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో బస్టాండ్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలను జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రదాన కార్యదర్శి ఆశ్వర్థరెడ్డిల ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు అభిమానులు కార్యకర్తలు నడుమ భారీగా కేక్ కటింగ్ చేసి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వాహనాలలో పెనుకొండ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కార్యదర్శి బోర్ వెల్ ఆశ్వర్థ రెడ్డి, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్, టిడిపి నాయకులు నరేంద్రరాయల్, గంగిరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు మల్లపల్లి ఫిరోజ్ అహ్మద్, ఉమర్ ఖాన్, నరసింహులు, నీల కంఠా రెడ్డి, లక్ష్మి నరసు, అసెంబ్లీ బీజేపీ నాయకులు బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, షబ్బీర్, బోయ లక్ష్మీ నారాయణ, మహిళా న్యాయవాది రమా పావని రాయల్, పద్మావతి, చిన్న, కార్తీక్, అభి, జనసేన నాయకులు సంతోష్, పూల కావేరి, మణిశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, రవీమోహన్, రుషబ దేవుడు, వెంకటేష్, చాంద్ భాషా, ఆమానుల్లా, ఉస్మాన్ ఖాన్, ప్రభాకర్, నరసు రామ్, బొబ్బిలి రామ మోహన్, వెంకట రంగా రెడ్డి, రామాంజనేయ రెడ్డి, వెంకటరెడ్డి, గంగిరెడ్డి, దేవా కళా శేఖర్, నాగేంద్ర, బాలాజీ, గణేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపండి

-కార్యదర్శికి వినతిపత్రం అందించిన చౌడేశ్వరి కాలనీ ప్రజలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని కదిరి హిందూపురం ప్రధాన రహదారిలో చౌడేశ్వరి కాలనీకి వెళ్లే రహదారిలో ఒకరు దారికి అడ్డంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నారని దానిని అడ్డుకోవాలని చౌడేశ్వరి కాలనీ నేత కార్మికులు పంచాయతీ కార్యదర్శి బాబుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి చౌడేశ్వరి కాలనీకి వెళ్లేందుకు ఈ దారి ఒకటే ఉందని ఆ దారికి అడ్డంగా రోడ్డు ఆక్రమిస్తూ ఒకరు నిర్మాణం చేస్తున్నారని. అంతేకాకుండా ప్రధాన విద్యుత్ వైర్లు ఉన్న వాటికిందే అక్రమ నిర్మాణం చేస్తున్నారని కనీసం విద్యుత్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని దీనిపై సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోకపోత్తే మేము మా కాలనీలోకి వెళ్ళడానికి ముఖ్యంగా ఏవైనా కార్యక్రమాలు లేదా మా మగ్గాలు ఇతర ప్రాంతాలనుంచి మా కాలనీకి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది పడాల్సిన వస్తుందని కనీసం, ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్. పెళ్లి ఇతర కార్యక్రమాలు జరిగినప్పుడు బస్సులు లారీలు అదేవిధంగా స్టోర్ బియ్యం తరలించడానికి వెహికల్ కూడా దారి లేకుండా అవుతుందని ఇలాంటి అక్రమ నిర్మాణాన్ని సంబంధిత పంచాయతీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మాకు న్యాయం చేయాలని లేని పట్టణంలో మా కాలనీ ప్రజలంతా కలిసి అడ్డుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి కాలనీ నేత కార్మికులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

-పి హెచ్ సి వైద్యులకు సిఐటియు వినతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం దర్శనమల పీహెచ్సీ నందు డాక్టర్ దిలీప్‌కి సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ధర్మవరం మండలం దర్శనమల పీహెచ్సీ నందు కార్మిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం సత్వరం పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆషాడే సందర్భంగా దర్శనమల పీహెచ్సీ నందు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జేవి రమణ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని ,కనీస వేతనం అమలు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆశా వర్కర్స్ వారి సెల్ ఫోన్లు సరిగా పని చేయకపోయినా పని భారం పెంచి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి జీతభత్యాల పైన జాయింట్ మీటింగ్ నిర్వహించాలని ,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పని భారం తగ్గించి వారిని కార్మికులుగా గుర్తించాలని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వంతో చర్చలు జరిపిన జీవోలను వెంటనే విడుదల చేయాలని, 60 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోలు వచ్చేవరకు ఆశా వర్కర్లు రిటైర్మెంట్ ఆపాలని, అధికారులకు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప, భానుబి, నాగలక్ష్మి ,సుశీలమ్మ ,సావిత్రి, నాగవేణి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# సీఐను సన్మానించిన టిడిపి నాయకులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివగంగాధర్ రెడ్డి ని పులి పొద్దుటూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పొలిమేర మురళీమోహన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లె జగదీశ్వర్ రెడ్డి, పులివెర రామ్మోహన్ రెడ్డి, పడమల మహేశ్వర రెడ్డి, జూటూరు ప్రసాద్ రెడ్డి, పల్లె విజయ్ కాంత్ రెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్ ఒప్పంద జీవో కాపీలు ఇవ్వాలి

- నల్ల బ్యాడ్జి ధరించి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఆశ వర్కర్స్ ఒప్పంద జీవో కాపీలు ఇవ్వాలని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జి ధరించి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచాలని 2024న ఫిబ్రవరి 9వ తేదీన సీఐటీయూ, ఆశ వర్కర్స్ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపిన, కుదిరిన ఒప్పందాలు జీవోలు మరియు సర్కులర్లు ఇవ్వాలని, సార్వ త్రిక ఎన్నికలు నేపథ్యంలో ఆశ వర్కర్స్ కు విడుదల చేయాల్సిన జీవో కాఫీలు ఒప్పంద జీవోలు తాత్కాలికంగా నిలుపుదల చేసిన వెంటనే విడుదల చేయాలని పని భారంతో అల్లాడుతున్న ఆశ వర్కర్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికల రిత్య జాయింట్ మీటింగు జరగలేదు ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ అదనపు పనులు పని చేయని సెల్ ఫోన్ లు మెజార్టీ ఆశాలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఒక గంట పర్మిషన్ కావాలన్నా ఒకరోజు సెలవు కావాలన్నా అధికారులు దయదాక్షణలతో ఆధారపడవల్సి వస్తుంది. ఆశ వర్కర్ సమస్యలపై జిల్లాలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలి, 60సంవత్సరాల నిండిన ఆశలకు రిటైర్మెంట్ ను జీవోలు అమలు వరకు ఆపాలని రికార్డులు వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్ పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, సినీనటుడు, రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అనంతపురము రూరల్ మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు జూటూరు మధు, నాయకులు వెంకటేష్, సాబీర్ ,విల్సన్, గోవిందు ,గట్టు సుధాకర్, అశోక్ ,భరత్ కుమార్ ,శశిధర్ రెడ్డి జనసైనికులు ,చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 14,15 తేదీల్లో అనంతలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక మహాసభలు

## – మాజీ ఎమ్మెల్సీ డా. ఎం.గేయానంద్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక మహా సభలు అనంతపురం నగరంలో, సెప్టెంబర్ 14,15 తేదీలలో జి ఆర్ ఫంక్షన్ హాల్ (మూడవరోడ్డు)లో జరుగుతాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ తెలియజేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ లోగల జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్ వర్క్ మాజీ అధ్యక్షులు, శాస్త్రవేత్త సవ్యసాచి చటర్జీ మహాసభలను ప్రారంభిస్తారన్నారు. శాస్త్రీయ దృక్పథం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై ఆయన ప్రారంభోపన్యాసం చేస్తారు. ప్రారంభ సమావేశంలో, మాజీ ఎమ్మెల్సీ, శాసనమండలి మాజీ తాత్కాలిక చైర్మన్ బాలసుబ్రమణ్యం, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, జన విజ్ఞానవేదిక గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని ఉపన్యసిస్తారు. మొదటిరోజు మధ్యాహ్నం ప్రధాన కార్యదర్శి నివేదికను కుర్రా రామారావు, కోశాధికారి నివేదికను రాజశేఖర్ రాహుల్ ప్రవేశపెడతారన్నారు. విద్య వైద్యం పర్యావరణం శాస్త్ర ప్రచారం తదితర అంశాలపై, జెవివి కార్యాచరణ గురించిన చర్చ జరుగుతుంది. సాయంకాలం జరిగే సభలో, 'భారత రాజ్యాంగం– పౌర సమాజం పాత్ర' అనే అంశంపై, జెవివి నాయకులు, ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ వి బ్రహ్మారెడ్డి ఉపన్య న్యసిస్తారని తెలిపారు. రెండవ రోజు15 తేదీ, ఉదయం, 'రాష్ట్ర అభివృద్ధి–ప్రతిపాదనలు' అనే అంశంపై సదస్సు ఉంటుంది. ఈ సదస్సులో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ, కే. లక్ష్మణరావు ఉపన్యసిస్తారు. ఈ సదస్సు తర్వాత ' శాస్త్ర ప్రచారంలో యువతరం, మహిళల పాత్ర'–అనే అంశంపై ప్రత్యేక సభ జరుగుతుందని తెలిపారు. మహాసభకు 26 జిల్లాల నుండి ప్రతినిధులు వస్తారని, వారందరికీ ఆతిథ్యం ఇవ్వడానికి, అనంతపురం జిల్లాలోని పెద్దలందరూ సహకారం అందివ్వాలని,కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్,నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నగర నాయకులు నారాయణప్ప,ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ,నూర్ మహమ్మద్, మన్సూర్,శివ చరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : సీఐ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని శింగనమల,గార్లదిన్నె,నార్పల మండల ప్రజలు వినాయక చవితి పండుగ మరియు గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో శింగనమల సీఐ కౌలుట్లయ్య పోలీసు సిబ్బందితో కలిసి గ్రామసభలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిలుపడానికి తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. విగ్రహాలు నిలుపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకోరాదు.వినాయక విగ్రహాలకు నిర్వహకులే తగిన భద్రత కల్పించుకొనవలయును.తప్పనిసరిగా నలుగురికి తక్కువ కాకుండా విగ్రహ రక్షణ కొరకు ఉండవలెను. బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదు. అట్టివారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.మైక్ ఉపయోగించే వారు మైక్ పర్మిషన్ తప్పకుండా తీసుకొనవలయును. పర్మిషన్ లో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెను. విగ్రహాల వద్ద బాక్స్ టైప్ సౌండ్ బాక్సులను మాత్రమే వాడవలేయును.డీజే సౌండ్ ఉపయోగించరాదు. మసీదు, చర్చిల సమీపములో విగ్రహ ప్రతిష్ట చేయువారు ప్రార్థనలు జరుగు సంధర్భములలో సౌండ్ తగ్గించాలి.విగ్రహాల వద్ద పూజా మరియు ఇతర కార్యక్రమాలను రాత్రి 10 గంటల కల్లా పూర్తి చేసి ముగించవలెను.విగ్రహ ప్రతిష్టకు విద్యుత్ శాఖ ఇంజనీర్లచే అనుమతి పత్రము తీసుకుని తాత్కాలిక విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేసుకొనేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు. తీసుకొనవలెను.వినాయక విగ్రహాల వద్ద దీపములు వెలిగించి వదిలేయడము వలన అగ్ని ప్రమాదము సంభవించు అవకాశము కలదు. కనుక మంటపములో దీపములు వెలిగించి అని పూర్తిగా ఆరి పోయే వరకు నిర్వాహకులు దగ్గర వుండవలెను. వినాయక ఉత్సవ మండపముల వద్ద ఇసుక బకెట్లు, నీళ్ళ డ్రమ్ములు సిద్ధముగా ఉంచవలెను. దీని వలన ఏవైనా అగ్ని ప్రమాదము జరిగినచో వెంటనే ఆర్పివేయవచ్చును ఎప్పటికప్పుడు పోలీసువారు ఇచ్చు ఆదేశాలను తప్పక పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం..

# పర్యావరణాన్ని కాపాడుదాం..

పరిగి, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం నెత్తులపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మొక్కల పెంపకాన్ని కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టాలని హ్యూమన్ రైట్స్ సౌత్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి కోరారు. ప్రధానోపాధ్యాయులు మహేంతేశ్వర ఆధ్వర్యంలో మంగళవారం మహాగని సబిబియా 100మొక్కలు నాటారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకతను పర్యావరణం గురించి వివరించారు. భవిష్యత్తులో మానవులతో పాటు ఇతర జీవరాశుల మనుగడ చెట్ల పెంపకం పైనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రాము, ఉపాధ్యాయులు హేమలత, కళావతి, ఆనంద్ రాజు, గ్రామస్తులు నాగరాజు, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు కాంతమ్మ, రాజమ్మ, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# చిన్నారులకు అదనపు పౌష్టిక ఆహారమే బలం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా చిన్నారులకు అదనపు పౌష్టిక ఆహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ నేతృత్వంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బరువు వేసి తక్కువ బరువు ఉన్న చిన్నారులకు అందిం చాల్సిన పౌష్టికాహారం గురించి వారికి వివరించారు. చిన్నారులతోపాటు గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డకు తల్లికి సుఖ ప్రసాదం సాధ్యమ వుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో హై రిస్క్ కేసులు తగ్గించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు.



# టీడీపీ సీనియర్ నాయకుడి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పాము చిన్న అక్కులప్ప మృతి చెందారనే విషయాన్ని తెలుసుకొని మంగళవారం ఆయన అంత్యక్రియలకు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు హాజరయ్యారు. అక్కులప్ప భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ యజమాని మృతితో శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని వారు ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అక్కులప్ప మృతి అత్యంత బాధాకరమని,ఆ కుటుంబానికి అయన లేని లోటు తీర్చలేనిదన్నారు. అక్కులప్ప కుటుంబానికి టీడీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బికే పార్థసారధి జన్మదిన వేడుకలలో పాల్గొన్న దండు శ్రీనివాసులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి జన్మదిన వేడుకలలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పాల్గొన్నారు.ఆయనకు శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరుశురామ్ , శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, పాముదాయి రఘు,యూనిట్ ఇంఛార్జ్ ప్రకాష్ రాయల్ , బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు ఆమర్‌నాథ్, దండు జగన్, సతీష్‌రాయల్,రంగస్వామి,సోము పాల్గొన్నారు.

# శానిటేషన్ డ్రింకింగ్ వాటర్‌ను పర్యవేక్షించిన డిపిఓ



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలంలో పలు పంచాయతీలలో శానిటేషన్ డ్రింకింగ్ వాటర్‌ను, జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్ మంగళవారం పర్యవేక్షిం చారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు ప్రతిష్టాత్మకంగా, పిఆర్ ఐ. అను యాప్ ను క్రియేట్ చేయడం జరిగిందని శానిటేషన్, తాగునీటి వసతుల గురించి ఎప్పటికప్పుడు నమోదు చేయడం, వీటిపై పైఅధికారుల సమీక్షించడానికి వీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యాప్ ను ప్రత్యేకమైన పాస్వర్డ్ లను పంచాయతీ సెక్రెటరీలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల కు అందజేస్తూ, వీటి యందు చేసిన పనులను ఎప్పటికప్పుడు నమోదు చేసి, ఎప్పుడు చేయవలసిన పని కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఈ యాప్ శానిటేషన్, త్రాగునీటి విషయంలో గానీ ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించు తూ, తగు సూచనలు క్రింది స్థాయి అధికారులకు ఇచ్చుటకు అణువుగా ఉండునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి. నటరాజ్, పంచాయతీ సెక్రటరీలు ఇబ్రహీం, కొటిపి సుభాషిని, తూముకుంట కెంచరాయప్ప తో పాటు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్లు విధుల్లో ఉంటే విజయవాడ ప్రజలకు కష్టాలు తప్పేవి

## – 17 వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర.



మడకశిర, మేజర్ న్యూస్: అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను యథావిధిగా కొనసాగి ఉంటే విజయవాడలో 'వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సకాలంలో వాలంటీర్లు సేవలు అందించి ఉండేవారని పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర తెలిపారు. గ్రామ వాలంటీర్ల కేటాయించిన 50 ఇళ్లల్లో ఎవరెవరు వరదల కారణంగా నీటిలో ఉన్నారో వారిని గుర్తించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పిస్తూ సురక్షంగా బయటికి తీసుకొచ్చేవారని .ఇప్పుడుఆ ప్రాంత ప్రజలు వాలంటీర్లు ఉండి ఉంటే తమకు ఇలాంటి కష్టాలు ఉండేవి కావని చెప్తున్నారు .వీరికి తోడు సచివాలయ ఉద్యోగులు పర్యవేక్షిస్తూవరదల్లో చిక్కుకున్న వారికి అన్ని విధాలుగా జనాల్లో సేవలు అందించి ఇబ్బందుల నుంచి బయటికి తీసుకొచ్చేవారని ఆమె తెలిపారు .ఇలాంటి సేవలందించే వాలంటీర్ వ్యవస్థనుకూటమి ప్రభుత్వం మరోసారి విధి విధానాలను అధ్యయనం చేసి యథావిధిగా వాలంటీర్లను కొనసాగించాల్సిన అవసరం విజయవాడ పట్టణ ప్రజలే గుర్తిస్తున్నారని ఆమె తెలిపారు .కూటమి ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలను చెల్లించి వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర తెలిపారు.

# వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి జయంతి వేడుకలు





**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం వీరభద్ర స్వామి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కం ఐం రమానందన్ ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామికి,శ్రీ దుర్గాదేవి అమ్మ వారికీ ఉదయం అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు వేదమంత్రాలతో స్వామివారికి మంగళ స్నానాలు చేయించి, ప్రత్యేక అభిషేక అర్చనలు నిర్వహించి సుగంధ పరిమళ పుష్పాలతో అద్భుతంగా అలంకరించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిదంగా రమానందన్ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద లను భక్తులు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు. ఆలయంలో స్వామివార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజలు, వీరభద్ర స్వామి జయంతి వేడుకలను చూసి అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు ఎన్నడూ లేని విదంగా శ్రీ వీరభద్ర స్వామి జయంతి వేడుకలు నిర్వహించిన ఆలయ చైర్మన్ రమానందన్ ని భక్తులు అభినందనలు తెలియజేసారు. రామానందన్ అత్యవసర పనుల వల్ల హైదరాబాద్ నగరంలో ఉన్నప్పటికీ విషయం తెలిసిన వెంటనే రాత్రికి రాత్రే మిత్రుల ద్వారా కార్యక్రమానికి కావలసిన వన్ని సమకూర్చి శ్రీ వీరభద్ర స్వామి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అర్చకులకు, గ్రామ పెద్దలకు ,గ్రామ ప్రజలకు, మిత్రమండలికి ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. తీవ్ర వర్షాలతో బాధపడుతున్న ఇరు రాష్ట్రాల ప్రజలకు ఆ దేవుని కృపకు కటాక్షం వల్ల తొందరగా కోలుకోవాలని ఆయన ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా నాని ,శ్రీనివాస్ రెడ్డి ,ఆలయ సిబ్బంది రాము ,మల్లికార్జున ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై నిత్యవసర సరుకుల భారాన్ని తగ్గించాలి

**– 6న కలెక్టరేట్ ఎదుట మహాధర్నాను విజయవంతం చేయండి – సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ పిలుపు**



**అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్ :** పేదల నిత్యవస సరుకుల భారాన్ని తగ్గించి ప్రభుత్వ ప్రజాపంపిణి వ్యవస్థను పటిష్టం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ డిమాండ్ చేశారు. ఈనెల 6న కలెక్టరేట్ల ఎదుట మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక పాతూరు నుంచి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. ముఖ్య అతిథిగా జాఫర్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా కొనలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. పేద,సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆర్థిక వ్యవస్థ దెబ్బతీస్తోందన్నారు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు . పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పేద ప్రజలపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ తలపెట్టిన మహాధర్నాకు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లి పీరా,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు గదిలింగప్పా, నారాయణస్వామి, సుందరాజు,జమీర్, మున్న, ప్రసాద్, శ్రీనివాస్ , రెహంతుల్లా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు నాయకులు జానకి, రమాదేవి, పద్మ,పవన్, జాఫర్,ముజీబ్ పాల్గొన్నారు.

# జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలి



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంతో పాటు పరిసర మండలాల ప్రజలు సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ ,చికెన్ గున్యా జబ్బుల బారిన పడి కదిరి ఆసుపత్రికి వస్తున్నారని వైద్య చికిత్సల కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంగళ వారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కదిరప్ప ఆసుపత్రి ఇంచార్జ్ సుబ్బలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం సీజనల్ కాలం సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ఓగుల సంఖ్య రోజురోజుకు పెరుగు తోందని, ఆస్పత్రి లో పేషెంట్లకు మెరుగైన సేవలు అందిస్తే తక్కువ రోజుల్లోనే కోలుకుంటారని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకోలేక చాలామంది ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సల కోసం వస్తున్నారని, మరింతగా చికిత్సలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉపేంద్ర, భాస్కర, తిప్పన్న, శ్రీనివాసులు, జనార్ధన్, నవీన్, బన్నీ,రాజేష్ తదితరులు ఉన్నారు.



# ఆశాల సమీక్ష సమావేశం

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల కేంద్రమైన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో మంగళవారం ఆశా కార్యకర్తలకు ఆరోగ్య వైద్య సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. వైద్యధికారి డాక్టర్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ విష జ్వరాల కేసును గుర్తించి రక్త పరీక్ష కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ నెల 17వ తేదీన నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆశలు మరియు క్షేత్ర సిబ్బందికి సూచనలు పర్యవేక్షకులు రవీంద్ర వెంకమ్మ పార్వతి అందించారు. గర్భిణీ స్త్రీలు మరియు పాఠశాల పిల్లలలో రక్తహీనత నివారణ గురించి డాక్టర్ నవీన స్వరూప రెడ్డి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎయిడ్స్ మహమ్మారి నుండి ప్రజలను అవగాహన చేసే భాద్యత మనందరిదని వీసీటీసీ కౌన్సిలర్ తెలియజేయడం, చివరలో అన్ని పారామీటర్స్ గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎన్ఎంలు, వైద్యశాల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెప్పులు కుట్టు కళాకారులకు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని షెడ్యూలు కులముకు చెందిన చెప్పులు కుట్టు కళాకారులకు విజయవాడలో 45 రోజుల శిక్షణ కోసం అర్హులైన వారు అనంతపురము జిల్లా షెడ్యూల్ కులము సేవ సహకార సంఘంలో ఈనెల 10 లోపు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా షెడ్యూలు కులము సేవా సహకార సంఘం ప్రెసిడెంట్ తరుపున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కోసం ధరఖాస్తు చేసుకుని వారు తప్పనిసరిగా 10 పాసై ఉండాలని తెలిపారు. వయస్సు 21 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలని, రేషకార్డు కలిగి ఉండాలన్నారు. కులము సర్టిఫికెట్ ఉండాలని, ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. మొబైల్ నంబరు కలిగి ఉండాలని, శిక్షణా కాలపరిమితి 45 రోజులు ఉండాలని, పురుషులతో పాటు స్త్రీలు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

# ఎంపీ పార్థసారథికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : హిందూపురము ఎంపీ బీకె పార్థసారథి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీకె పార్థసారధిని టిడిపి నాయకులు ఎడపల్లి మంజు మర్యాదర్వకంగా కలసి పూలమొక్కను అందచేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంజు మాట్లాడుతూ భవిష్యత్తులో బీకె పార్థసారధి మరిన్ని ఉన్నత పదవులు ఆధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు.హాజీవలి పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు తాడిపత్రి డీపీఎంవో పి.రామచంద్ర అధ్యక్షతన మంగళశారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే ద్వారా వ్యాపిస్తుందన్నారు.వయస్సు మరియు లింగభేదం లేకుండా ఎవరికైనా వస్తుందని, ఈ వ్యాధి వచ్చిన ప్రారంభ దశలో స్పర్శ లేని మచ్చలు,రాగి వర్ణం లో ఉండే మచ్చలు దేహంలో ఎక్కడైనా రావచ్చునని తెలిపారు.ఈ మచ్చలు ను నిర్లక్ష్యం చేస్తే చివరికి అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకే కాదు వాళ్ల ఇంటిలో చుట్టూ పక్కల వారికి కూడా కుష్టు వ్యాధి గురించి తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమాదేవి, పాఠశాలఉపాధ్యాయులు, హెల్త్ సూపర్ వైజర్ రాము,ఎంఎల్‌హెచ్‌పీ భాను,ఏఎన్ఎం జాస్మిన్ బేగం, ఆశా కార్యకర్త శమంతకమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రికాట్ 'బి' మిల్‌లో కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి

## – ఏఐటియుసి డిమాండ్




**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఏఎల్‌ఓ కార్యాలయం ముందు ఏఐటియుసి ప్రీకాట్ .బి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఏఎల్‌ఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ధర్నా సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి బాబు, ప్రీకాట్ బి ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మారుతీ రెడ్డి మాట్లాడుతూ మిల్ నందు యాజమాన్యం కార్మికులను కక్ష సాధింపు చర్యలలో భాగంగా అక్రమంగా తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అక్రమ నోటీసులు ఇస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ పేపర్ స్టేట్మెంట్ ఇస్తూ అనారోగ్యం పాలైనప్పటికీ కార్మికుల పట్ల మానవత్వం చూపకుండా డాక్టర్ సర్టిఫికెట్లు చూపినప్పటికీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కార్మికులకే నష్టం చేకూరుస్తున్నారని వెంటనే యాజమాన్యం తొలగించిన కార్మికులందరినీ పని లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యం మొండి వైఖరి నశించాలని ఇలాగే కొనసాగితే ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కార్మిక శాఖ అధికారి కార్యాలయం ముందు ఫ్యాక్టరీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రీకాట్ 'బి' ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గంగాధర్, కోశాధికారి మాచప్ప, ప్రికాట్ నాయకులు అలీమ్, శివకుమార్, నారాయణరెడ్డి, రంగప్ప, అశ్వతనారాయణ, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు సమీవుల్లా, పట్టణ సహాయ కార్యదర్శి నౌషాద్, జియా, జిలాన్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, జగన్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు..



శింగనమల,మేజర్ న్యూస్ : చంద్రబాబు సీఎం స్థానంలో ఉండి మాజీ సీఎం వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని వైయస్సార్ సీపీ రైతువిభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఏన్వీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా వరద అంచనా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఫలితంగానే విజయవాడ అతలాకుతలం అయ్యిందన్నారు. కష్టకాలంలో ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా తమ పార్టీ నాయకులంతా సహాయక చర్యలు పాల్గొంటున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వరదలను అంచనా వేయలేకపోయిందని, వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్ పై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పూడిక తీయలేదనో,మట్టి తీయలేదనో షాకులు చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం స్థానంలో ఉండి ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. విజయవాడలో దాదాపు లక్షలాది మంది నిరాశ్రయలు అయ్యారని, అన్నపానీయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

## చంద్రబాబు హెలికాప్టర్లలో

# పరామర్శించే ముఖ్యమంత్రి కాదు

- వరదలపై సీఎం సహా యంత్రాంగం మొత్తం రంగంలోకి దిగింది
- రాత్రి, పగలు తేడా లేకుండా సీఎం చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారు
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ప్రజలకు కష్టం వస్తే హెలికాప్టర్లలో తిరుగుతూ జగన్ రెడ్డిలా షో చేసే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు కాదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో అనారోగ్యంతో ఆపరేషన్లు చేయించుకున్న ఇద్దరు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన ఆదిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి లివర్ సమస్యతో బాధపడుతుండగా ఆయనకు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగింది. ఈ నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ కింద 10లక్షలు మంజూరైంది. అలాగే నగరంలో రెవెన్యూ కాలనీలో నివాసం ఉంటున్న సింగమశెట్టి వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకోగా ఆమెకు కూడా 2లక్షల 17వేల 200రూపాయలు మంజూరైంది. దగ్గుపాటి నేరుగా బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి చెక్కులు అందజేశారు. ముందుగా వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం చెక్కులు పంపిణీ చేసి ఏ సాయం కావాలన్నా తమను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో 7మందికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తే అందులో ఇద్దరు అనంతపురం వాసులేనన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు సాయం అందించడంలో చంద్రబాబు వెనుకడుగు వేయలేదన్నారు. పార్టీలకతీతంగా సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. మరోవైపు విజయవాడలో వరదల నేపథ్యంలో మంత్రులు, అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో పాల్గొంటోందన్నారు. సీఎం చంద్రబాబు అర్ధరాత్రి 2గంటల వరకు పరిస్థితిని పర్యవేక్షిస్తూ.. తగిన ఆదేశాలు జారీ చేస్తు అధికారులను అప్రమత్తం చేస్తున్నారన్నారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం, ఆహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు తీర్చడం వంటివి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు గతంలో వరదలు వస్తే జగన్ రెడ్డి హెలికాప్టర్లలో షో చేసి వెళ్లిపోయేవారన్నారు. కానీ ప్రస్తుతం విజయవాడలో వరదల విషయంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సాయం అందిస్తున్నామని దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టీడీపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాయలసీమ బలిజ సంఘ యువజన అధ్యక్షుడు తోండపునాటి రమేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర పాల్గొన్నారు.



## ఆర్‌డిటి క్రికెట్ స్టేడియం వద్ద

# వైద్య శిబిరాల ఏర్పాట్లు పూర్తి

## – డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఈ బి దేవి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీ నుండి మన అనంతపురం పట్టణంలోని ఆర్ డి టి సంస్థ స్టేడియం నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటువంటి" "దిలీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్లు " ఆడేందుకు దేశవ్యాప్తంగా ప్రముఖ క్రికెటర్లు రానుండటం మరియు ఆ మ్యాచ్లను తిలకించుటకు జిల్లావ్యాప్తాంగే కాకుండా దేశంలోని అనేక పట్టణాల నుండి వేలాది మంది క్రికెట్ అభిమానులు తరలివస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిటి క్రికెట్ స్టేడియం వద్ద వైద్య అవసరాలు తీర్చడం కోసం డాక్టర్స్ తో కూడిన టీం తో వైద్య శిబిరాలు మరియు అంబులెన్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా పట్టణంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు , ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు ,ప్రైవేటు సవేరా ఆసుపత్రి, కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రి నందు ఒక్కో ఆసుపత్రి నందు రెండు చొప్పున ఐసీయూ బెడ్స్ , ఒక్కొక్క రూము ప్రముఖుల అత్యవసర వైద్య చికిత్సల కోసం సిద్ధం చేసి ఉంచినట్లు ఈ వైద్య శిబిరాలు క్రికెట్ మ్యాచ్లు జరిగే అన్ని రోజుల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6:00 దాకా పని చేస్తావని కావున క్రికెట్ స్టేడియం వద్ద అక్కడికి వచ్చే ప్రజలు ,క్రీడాభిమానులు వైద్య అవసరం ఏర్పడినప్పుడు ఉపయోగించు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# సివిఆర్‌టి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## – ఆటపాటలతో దద్దరిల్లిన కళాశాల ప్రాంగణం

## – జూనియర్ విద్యార్థులకు ఘన స్వాగతం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని సర్ సి.వి.రామన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం అదరహో అనిపించాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ ముఖ్యఅతిథిగా బి.వి. భాస్కర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో కళాశాల ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి.వి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన లక్ష్యాలను నిర్దేశించుకొని సన్మార్గంలో వాటిని సాకారం చేసు కోవాలని కోరారు. తల్లిదండ్రుల కన్న కలలను ప్రతి విద్యార్థి లక్ష్యంగా నెరవేర్చాలన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ఇదు ధర రెడ్డి మాట్లాడుతూ లక్ష్య సాధనలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొన్న వారే అత్యున్నత స్థానాలను చేరుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమములో విభాగాది పతులు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని అనంతపురం నగరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక గిల్ ఆఫ్ సర్వీస్ పక్కన ఉన్న ఎస్సీ, బిసి హాస్టల్ విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు చైతన్యవంతంగా ఆలోచించి ప్రేమ పేరుతో మోసపోవద్దని, పోకిరిల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఓ దామోదర్ రెడ్డి, వార్డెన్లు వసంత, అనిత, మాధవి, ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా కార్యదర్శి పరమేష్, పాల్గొన్నారు.



# బీసీల కల ఎమ్మెల్యే దగ్గుపాటి నెరవేర్చబోతున్నారు

**- బీసీ భవన్ కోసం దగ్గుపాటి ముందడుగు - ఎమ్మెల్యే దగ్గుపాటికి బీసీల సన్మానం**

**- బీసీ భవన్ త్వరగా నిర్మాణం చేపడుతాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లాలో అగ్రభాగంలో ఉన్న బీసీల కల అయిన బీసీ భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే దగ్గుపాటి అడుగులు ముందుకు వేశారని బీసీ సంఘం నాయకులు అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి 139 కులాలకు చెందిన బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. భారీ గజమాలతో ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక శాతం బీసీల జనాభా ఉందని ఎప్పటినుంచో బీసీ భవన్ నిర్మాణానికి ప్రతిపాదన ఉందని తెలిపారు. కానీ ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా దీని గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో జగన్ రెడ్డి ఈ విషయంపై నిర్లక్ష్యం వహించారని విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే ఈ విషయంపై దృష్టి సారించారన్నారు. ఆయన ఎన్నికల హామీల్లో భాగంగా బీసీ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు మంత్రి అచ్చె న్నాయుడుతో మాట్లాడారన్నారు. జిల్లాలో అందరికీ అనువైన చోట కచ్చితంగా బీసీ భవ నిర్మాణం జరుగుతుందన్నారు. జిల్లాలోని బీసీలంతా కృతజ్ఞతగా ఉంటామని వారు తెలియజేశారు. టవర్ క్లాక్ వద్ద ఉన్న బ్రిడ్జికి మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలోనే ఈ ప్రతిపాదన ఉందని గుర్తు చేశారు. మరోవైపు దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి అచ్చె న్నాయుడుని కలిసిన సమయంలో ఆయన వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడారని అన్నారు. ఇప్పటికే ఈ భవన నిర్మాణం కోసం ఐదు కోట్ల నిధులు మంజూరయ్యాయని స్థల సేకరణ కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై బుధవారం కలెక్టర్ ను కలుస్తామన్నారు. కచ్చితంగా తెలుగుదేశం పార్టీ బీసీల పక్షాన నిలబడుతుందని.. వారి కల అయిన బీసీ భవన్ నిర్మాణం చేపడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం సీనియర్ నాయకుడు ఎస్ ఆర్ నాగభూషణం, జోగి రాజేంద్ర, చక్రధర్ యాదవ్, సగర శ్రీకాంత్, పిడుగు శ్రీనివాసులు, విజయ్ ఆచారి, బాలు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, బీసీ మహిళా నేత వడ్డే భవాని, వడ్డే వెంకటేష్, విఠల్ గౌడ్, పోతన్న, చిట్రా నాగరాజు, జస్వంత్ వ్యాస్, ఇమామ్ హుస్సేన్, మహేష్ ఆచారి, శివ రుద్రయ్య, ప్రవీణ్ రాజ్ కుమార్, భార్గవ్, నరేష్, మోహన్ బీసీ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దులీప్ ట్రోఫీ టోర్నీకి ఏర్పాట్లు పూర్తి..

**- పాస్‌లు ఉన్న వారికి మాత్రమే అనుమతి..**

**- సీఏ త్రీమెన్ కమిటీ మెంబర్ మాంచో ఫెర్రర్..**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) త్రీమెన్ కమిటీ మెంబర్, ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ వెల్లడించారు. మంగళవారం ఆయన స్టేడియం, చుట్టు పక్కల చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రోజు వారీ పాసులు ఉన్న వారికి మాత్రమే స్టేడియంలోకి అనుమతి ఉంటుంది. ఈ నెల 5వ తేదీ నిర్వహించనున్న టోర్నమెంట్‌కు రోజుకు 4 వేల పాసులు జారీ చేశాము. మ్యాచ్ రోజు ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు మాత్రమే పాస్‌లు ఉన్నవారికి మాత్రమే స్టేడియంలోకి అనుమతి ఉంటుంది. మ్యాచ్ సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. ఆయన వెంట దులీప్ ట్రోఫీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కె.ఎస్.షాబుద్దీన్, ఏడీసీఏ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి కె.మధు ఆచారి, ఏసీఏ ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ రోహిత్ వర్మ, మహిళా క్రికెట్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## వార్డులో పర్యటించిన కౌన్సిలర్ మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున 30వ వార్డులో మంగళవారం పర్యటించారు. భగత్ సింగ్ నగర్ లో గత రెండు రోజులుగా వర్షాలకు చెట్లు నేలకొరకడంతో శుభ్రం చేయించారు. అనంతరం అండర్ డ్రైనేజీ చెత్త చెదరాలతో నిండిపోయి బ్లాక్ కావడంతో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, మున్సిపల్ కార్మికులతో కలిసి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.

## రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు ఖరీఫ్లో ఇంతవరకూ పంటలు సాగుచేయని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం 80శాతం రాయితీతో ప్రత్యామ్నాయ పంటలు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి లీనావసుంధర పేర్కొన్నారు. ఉలువలు, కొర్ర, జొన్న విత్తనాలు అందజేస్తామన్నారు. కావాల్సిన రైతులు రైతు సేవాకేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు.